DATE: 07-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 33
పేజీలు - 08
వెల: రూ 5/-

శనివారం 07 మే, 2022



బూస్టర్ డోస్‌ను కేంద్రం ఉచితంగా ఇవ్వాలి డబ్బులు తీసుకొని వ్యాక్సిన్ ఇవ్వడం సరికాదు 5లో



టిడిపి సీనియర్ నేత, మాజీమంత్రి బొజ్జల మృతి అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## బొగ్గు ఉత్పత్తికి ఊతం

- 100కుపైగా గనుల పునఃప్రారంభానికి చర్యలు!
- థర్మల్ పవర్ ప్లాంట్‌లను రాష్ట్రాలకు పంపే యోచనలో కేంద్రం
- రాష్ట్రాల జెన్‌కో అధికారులతో కేంద్ర మంత్రి చర్చలు
- దేశంలో బొగ్గు తీవ్ర కొరతపై సమీక్ష
- 2040 నాటికి రెట్టింపు చేస్తామన్న ప్రహ్లాద్ జోషి



న్యూఢిల్లీ,మే6: దేశంలో బొగ్గు కొరత తీవ్రంగా కొనసాగుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతోన్న వేళ దేశవ్యాప్తంగా విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరిగిన విషయం తెలిసిందే. దీంతో కరెంటు ఉత్పత్తిని పెంచేందుకు ఆయా రాష్ట్రాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే, బొగ్గు కొరతతో.. విద్యుత్తు కోతలు తప్పడం లేదు. ముఖ్యంగా ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాల్లో విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. భవిష్యత్తులోనూ ఈ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్న అధికారులు.. ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జెన్‌కో అధికారులతో సమావేశం నిర్వహించారు. స్టాక్ హోల్డర్ల మధ్య మెరుగైన సమన్వయం ఉంటే బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచి థర్మల్ పవర్ ప్లాంట్లకు నేరుగా పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తిని పెంచి - మిగతా 2లో

## తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయం

### ప్రత్యేక పూజలు చేసిన సిఎం పుష్కర్ సింగ్ థామి దంపతులు



నైనిటాల్,మే6: శుక్రవారం ఉదయం 6 గంటల 25 నిమిషాలకు ఉత్తరాఖండ్‌లోని కేదార్ నాథ్ ఆలయాన్ని అధికారులు తెరిచారు. ఈనెల 3న గంగోత్రి, యమునోత్రి ఆలయాలు తెరుచుకున్నాయి. భార్యతో కలిసి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కేదార్ నాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరోనా కారణంగా రెండేళ్ల పాటు చార్‌ధామ్ యాత్ర నిలిచిపోయింది. ఈసారి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్లు అధికారులు తెలిపారు. - మిగతా 2లో



# మీది రహస్య ఒప్పందం

## బీజేపీతో కేసీఆర్‌కు అవగాహన.. అందుకే ఇడి, సిబిఐ విచారణలు లేవు

- తెలంగాణ ఆకాంక్షలను నెరవేరుస్తాం
- తెలంగాణకు అండగా ఉంటా
- తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన
- తెలంగాణలో ప్రజా ప్రభుత్వం లేదు...
- రాజచరిక పాలన సాగుతోంది
- తెలంగాణ ఆకాంక్షలను తాకట్టు పెట్టిన కేసీఆర్
- వరంగల్ డిక్లరేషన్ మేరు కట్టుబడి పనిచేస్తాం
- రెండుసార్లు టీఆర్‌ఎస్‌ను గెలిపించారు..
- ఈ దఫా కాంగ్రెస్‌ను గెలిపించండి
- టీఆర్‌ఎస్‌తో కలిసి సనిచేసే ప్రశ్నే లేదు
- తెలంగాణలో ఇక టీఆర్‌ఎస్‌తో డైరెక్ట్ ఫైట్
- వరంగల్ రైతు సంఘర్షణ సభలో రాహుల్
- ఇతర పార్టీలతో లాలూచీ పడే నేతలు అవసరం లేదు
- ప్రజలతో మమేకమే పోరాడే వారికే టిక్కెట్లు
- ప్రజల కోసం పనిచేసే వారినే కాంగ్రెస్ ఆదరిస్తుంది
- వరంగల్ సభలో తేల్చి చెప్పిన రాహుల్



వరంగల్,మే6: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి ఎంతగా కష్టపడ్డామో..ఇక తెలంగాణ అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ అంతకు మించిన బాధ్యతతో పనిచేస్తుందని కాంగ్రెస్ అగ్రనే రాహుల్ గాంధీ ప్రకటించారు. తెలంగాన ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చేలా కృషి చేస్తామన్నారు. అంతేగాకుండా దగాపడ్డ రైతులు, ఇతర వర్గాలను ఆదుకుని అక్కున చేర్చుకుంటామన్నారు. వరంగల్ డిక్లరేషన్ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. ఎందరో ప్రాణత్యాగంతో, బలిదానాలతో ఏర్పాడ్డ తెలంగాన దగా పడ్డదన్నారు. ఇలా జరుగుతుందని తాముకూడా అనుకోలేదన్నారు. సోనియాగాంధీ ఓ సదాశయంతో తెలంగాణ ప్రజల కల నెరవేరిస్తే కెసిఆర్ దానిని వంచించారని అన్నారు. వరంగల్ రైతు సంఘర్షణ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎందరో త్యాగంతో ఏర్పడిందని, ఏ ఒక్కరితోనో..లేదా ఏ ఒక్కరి కోసమో తెలంగాణ ఏర్పడలేదని గుర్తుచేశారు. రాబోయే కాలంలో అందరూ సుభిక్షంగా ఉండ డానికి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. టీఆర్‌ఎస్ పరిపాలనలో పూర్తిగా విఫలమైందని తప్పుబట్టారు. అవినీతిలో మునిగిపోయిన కెసిఆర్ తన కుటుంబం కోసం తెలంగాణ ఆకాంక్షలను కాలరాసారని మండిపడ్డారు. మనం ఊహించిన విధంగా తెలంగాణ అభివృద్ధి జరగలేదని, తెలంగాణలో కేవలం ఒక కుటుంబానికే మేలు జరుగుతోందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబ సభ్యుల ఎందరో ఇక్కడ ఉన్నారని తెలిపారు. ప్రతి రోజు - మిగతా 2లో

## రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ

- కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేల పెట్టుబడి సాయం
- రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు సాయం
- నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేవారిపై పీడీయాక్ట్
- ఆదివాసీలకు పోడు భూములపై యాజమాన్య హక్కు
- వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్
- పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన



వరంగల్,మే6: టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వరంగల్ డిక్లరేషన్ ప్రకటించారు. వరంగల్‌లో రైతు సంఘర్షణ సభలో భాగంగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రైతు సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు. తాము ఇందిరమ్మ రైతు భరోసా పథకం తెస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. కౌలు రైతులకు ఎకరానికి రూ. 15వేల పెట్టుబడి సాయం అందిస్తామని పేర్కొన్నారు. అటు రైతు - మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### కరోనా నిబంధనలతో పరీక్షల నిర్వహణ

హైదరాబాద్/అమరావతి,మే6: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. రెండేళ్ల కరోనా విరామం తరవాత విద్యార్థులు తిరిగి పరీక్షలు ఎదుర్కొటున్నారు.ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మాస్కుధారణ తప్పనిసరి అని ఇంటర్మీడియట్ బోర్డు - మిగతా 2లో

## ముహూర్తం చూసి కనడం మూఢనమ్మకమా?

- రాజకీయనాయకుల యజ్ఞయాగాలు కూడా మూఢనమ్మకమేనా ?
- రాష్ట్రంలో ఆపరేషన్ కాన్పులకు అయ్యగార్లా? కాసులకొరకు డాక్టర్లా? ఎవరు కారణం ?
- ఆరోగ్యమంత్రి హరీష్ రావు ప్రభుత్వంలోని మూఢనమ్మకాల తొలగిస్తారా?



(ప్రజా మంటలు బ్యూరో)
జగిత్యాలలో సిజేరియన్ అప్రెషన్లు ఎక్కువకావడానికి బ్రాహ్మణులు ముహూర్తాలు నిర్ణయించి, కాంపులు చేయమని చెప్పడమే కారణమని ఒక ప్రముఖ ప్రైవేట్ వైద్యురాలు చెప్పిందని, అలాంటి మూఢనమకాలను తొలగించాలని రాష్ట్ర ఆరోగ్య,వైద్య శాఖ మంత్రి హరీష్ రావు గత మూడు రోజులుగా తీవ్రంగా ప్రచారం చేస్తున్నాడు. మరి బ్రహ్మనుల ముహూర్తలకు పిల్లలను కనడం మూఢనమ్మకమైతే, ప్రభుత్వాలు ప్రారంభ కార్యక్రమాలను ముహూర్తాలు చూసి ప్రారంభించడం కూడా మూఢనమ్మకమే కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంత్రుల స్వంత కార్యక్రమాలు కాకుండా ప్రభుత్వామైనా ఇక నుండి ముహూర్తల మూఢనమ్మకాన్ని వదలదానికి హరీష్ రావ్ కృషిచేస్తారని బ్రాహ్మణులు ప్రశ్నిస్తున్నారు. నొప్పింపక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్నట్టుగా ఉంది కొందరు వైద్యుల పరిస్థితి. నొప్పులు వచ్చే - మిగతా 5లో

## ప్రజానాడి




## రాహుల్ రాకపై టీఆర్‌ఎస్‌లో ఉలిక్కిపాటు

- వరుసగా విమర్శలకు దిగిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- ట్విట్టర్ వేదికగా మరోమారు ప్రశ్నలు సంధించిన కేటీఆర్, కవిత
- తెలంగాణ పథకాల గురించి తెలుసుకోవాలంటూ సలహా
- కేటీఆర్ కవితల ట్వీట్లకు రేవంత్ ఘాటుగా స్పందన
- మీ అకృత్యాలు తెలుసుకునేందుకే రాహుల్ పర్యటన
- రుణమాఫీ, ఎరువుల సబ్సిడీ ఎత్తివేత తదితర అంశాలపై ప్రశ్నలు



హైదరాబాద్,మే6: రాహుల్ గాందీ తెలంగాణ పర్యటనను వ్యతిరేకిస్తున్న టిఆర్ఎస్ వరుసగా విమర్శలు చేస్తోంది. గత కొన్ని రోజులుగా మంత్రులు, ఎమ్మెల్యేలు విరుచుకు పడుతున్నారు. తెలంగాణ కోసం ఒక్కనాడయినా మాట్లాడారా అని నిలదీసారు. తాజాగా మంత్రి కెటిఆర్, కవితలు కడూఆ ట్విట్టర్ వేదికగా ప్రశ్నలు సంధించారు. తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీకి స్వాగతం పలుకుతున్నామని కేటీఆర్ తెలిపారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై స్టడీ చేయాలని సూచించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు చేయాలని కేటీఆర్ సూచించారు. ఇకపోతే ట్విట్టర్ వేదికగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంపై మరోసారి మండిపడ్డారు. ఎన్‌పీఏ((పనికిరాని ఆస్తి- నాన్ పర్ఫార్మింగ్ అసెట్) గవర్నమెంట్‌లో భారతదేశ ఎకానమీని నాశనమైందని ధ్వజమెత్తారు. ద్రవ్యోల్బణం 30 ఏండ్ల గరిష్ఠానికి వెళ్లింది. ఎల్‌పీజీ సిలిండర్ ధర ప్రపంచంలోనే అత్యధికం. 45 ఏండ్లలో అత్యధికంగా నిరుద్యోగ రేటు పెంచారని మండిపడ్డారు. అలాంటి వారు తెలంగాణకు వచ్చి మాకు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా - మిగతా 2లో

# మీది రహస్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

నిరాశతో ఎందరో తెలంగాణలో ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికి ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అలాగే తెలంగాణలో టీఆర్ఎస్‌తో పొత్తుపై రాహుల్ గాంధీ క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎవరితోనూ పొత్తుపెట్టుకోదని స్పష్టం చేశారు. తెలంగాణను దోచుకున్న వారితో పొత్తులుండవ్ అని తెలిపారు. పొత్తు గురించి కాంగ్రెస్ నేతలు ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. టీఆర్ఎస్‌తో పొత్తు కొరుకునే కాంగ్రెస్ నేతలు ఎవరైనా టీఆర్ఎస్‌లోకి లేదా బిజెపిలోకి వెళ్లి పోవచ్చని అన్నారు. ఇక వరంగల్ సభా వేదికగా సొంత పార్టీ నేతలకు రాహుల్ డైరెక్ట్ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ విధానాలు విమర్శిస్తే సహించేది లేదని, ఎంత పెద్ద వారైనా పార్టీ నుంచి బయటకు గెంటిస్తామని హెచ్చరించారు. తెలంగాణ సీఎం రైతుల కష్టాలు వినట్లేదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడలేదని, రాష్ట్రంలో రాజరికం నడుస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రైతుల బాధ వినడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణ రైతులు ఆందోళన చెందవద్దని, అధికారంలోకి వచ్చాక రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఇవి ఒట్టిమాటలు కావు, తెలంగాణ కలలు నెరవేర్చే మొదటి అడుగని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిందని గుర్తు చేశారు. అక్కడ రైతులకు మద్దతు ధరలతో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. 'యువతకు ఉద్యోగాలు రాలేదు. ఈ పరిస్థితికి బాధ్యత ఎవరిది? తెలంగాణలో వేల కోట్లుదోచుకున్న దొంగ ఎవరు? కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చాం. తెలంగాణకు ముఖ్యమంత్రి కాదు.. రాజు ఉన్నాడు. తెలంగాణ ఇస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందనుకున్నాం. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన ప్రతిహామీని నెరవేరుస్తాం' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఎంతోమంది త్యాగాలతో తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు.. ఈ వేదిక మీద భర్తల్ని పోగొట్టుకున్న రైతు కుటుంబాలు ఉన్నాయని, వీరి వేదనకు ఎవరు కారణమని ప్రశ్నించారు. ఇటువంటి బాధిత రైతులు రాష్ట్రమంతా ఉన్నారన్నారని, తెలంగాణ కల సాకారం చేసుకోవడానికి రక్తాన్ని, కన్నీళ్లను చిందించారని ప్రస్తావించారు. తెలంగాణ ప్రజల కలను నెరవేర్చింది కాంగ్రెస్‌యేనని స్పష్టం చేశారు. గత రెండు ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను ఆదరించిన ప్రజలు ఈవచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలపించాలన్నారు. అప్పుడు మనమంతా కలలు కన్న ప్రభుత్వం వస్తుందన్నారు. తెలంగాణ కలలు సాకారం కావడానికి తాను కూడా వెన్నంటి ఉంటానని హామీఇచ్చారు. బిజెపి ఎలాగూ అధికారంలోకి రాదని తెలిసి, ఢిల్లీలో కూర్చుని కీ ఇస్తోందన్నారు. అవినీతికి పాల్పడిన కెసిఆర్‌పై ఇడి, సిబిఐ దర్యాప్తులు లేవన్నారు. అంటే వారిద్దరి మధ్య అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ బిజెపితో కలవదన్నారు. అలాగే తెలంగాణకు ద్రోహం చేసిన కెసిఆర్‌తో అస్సలు కలవబోమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌తోనే తమ పోరాటమని కుండబద్దలు కొట్టారు. రైతులకు ప్రకటించిన విధంగానే గిరిజనులకు వారి పదిశాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామన్నారు. దీనికి సంబంధించి మరో సందర్భంలో ప్రకటన చేస్తామని అన్నారు. టీఆర్ఎస్, బీజేపీ నేతలతో లాలూచీ పడితే సహించేది లేదని, ఎంత పెద్ద నేతలైనా కాంగ్రెస్ నుంచి బయటకు పంపిస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ హెచ్చరించారు. ప్రలజకోసం పని చేసే వారికే ఆదరణ ఉ ంటుందని, ఎన్నికల్లో వారికే టిక్కెట్లు ఇస్తామని కూడా వరగంల్ వేదికగా కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా,,ఎంతటి వారైనా ఉపేక్షించబోమని కూడా స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం ఎలాంటి పైరవీలను కూడా అంగగీకరించమన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై వారితో పనిచేయాలన్నారు. తెలంగాణ ఆకాంక్షలను కాంగ్రెస్ నెరవేరుస్తుందన్న సందేశాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. ఇకపోతే తెలంగాణను దోచుకున్న వ్యక్తితో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోదని రాహుల్ స్పష్టం చేశారు. హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన 'రైతు సంఘర్షణ సభ'లో ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడిస్తాం. ఇది కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య ప్రత్యక్ష యుద్ధం అని రాహుల్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు అంత సులభంగా జరగలేదని.. రాష్ట్రం కోసం ఇక్కడి తల్లులు తమ రక్తం, కన్నీరు ధారపోశారని, తెలంగాణ ఏ ఒక్కరి కోసం ఏర్పడలేదన్నారు. తెలంగాణ అనేది ప్రజల కల అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఎంతో మంది త్యాగంతో ఏర్పడిందన్నారు. తెలంగాణ ఏర్పడి ఎనిమిదేళ్లయినా అభివృద్ధి కలగానే ఉందని, తెలంగాణ వల్ల కేవలం ఒక్క కుటుంబానికే లబ్ధి జరిగిందన్నారు. తెలంగాణ కన్న కల ఏమైంది. తెలంగాణ ప్రజలకు ఏం లాభం జరిగింది. నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయా?. భర్తలను కోల్పోయి రైతుల భార్యలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రైతుల ఆత్మహత్యలకు బాధ్యులు ఎవరని' రాహుల్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల కలను నెరవేర్చింది కాంగ్రెస్. తెలంగాణలో ఉన్నది ముఖ్యమంత్రి కాదు రాజులా వ్యవహరిస్తున్నారు. రాజుకు ప్రజల సమస్యలు పట్టవు. ఛత్తీస్‌గడ్‌లో ఎన్నికల ముందు రెండు వాగ్దానాలు చేశాం. రైతుల రుణమాఫీ, పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇచ్చామని ఆయన



పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని తెలుసు. అయినప్పటికీ రాష్ట్రం ఇచ్చాం. తెలంగాణ వచ్చాక, ప్రజా, రైతు, కార్మిక ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశించారు. ఇప్పుడు తెలంగాణలో ఉన్నది సీఎం కాదు. రాజరికం. ముఖ్యమంత్రి ప్రజల మాట వింటారు.. రాజు ప్రజల మాట వినడు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షలు రుణమాఫీ. మేం చెబుతున్నది ఉత్తుత్తి హామీలు కాదు. తెలంగాణ కల నెరవేర్చడంలో రుణమాఫీ తొలి అడుగు. ఇది కేవలం రైతు డిక్లరరేషన్ కాదు.. రైతుల కోసం కాంగ్రెస్ ఇస్తున్న గ్యారంటీ. తెలంగాణలో ఉన్న ప్రతి రైతు కాంగ్రెస్ డిక్లరేషన్ చదవాలి. డిక్లరేషన్‌లో ఉన్న ప్రతి మాటకు కాంగ్రెస్ గ్యారంటీ. తెలంగాణ రైతులకు మెరుగైన జీవితాలను అందిస్తాం.' అని రాహుల్ అన్నారు. టిఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంటుందనే ప్రచారాన్ని కూడా గట్టిగానే ఖండించారు. టీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని ఆయన తేల్చిచెప్పారు. గత 8 ఏళు ్లగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను వంచించిందన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల ఒక్క కుటుంబానికే మేలు జరిగిందని తెలిపారు. యువకుల కలతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజల పోరాటం వెనుక కాంగ్రెస్ ఉందన్నారు. పార్టీకి నష్టం జరిగినా తెలంగాణకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ అధినేత సోనియా ఉ ద్దేశమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం కాక... ఓ రాజులా సీఎం కేసీఆర్ పరిపాలిస్తున్నారని తప్పుబట్టారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకటన కాదు.. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ అని స్పష్టం చేశారు. డిక్లరేషన్ అమలు కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని చెప్పారు. టీఆర్ఎస్, బీజేపీలతో లోపాయికారిగా పనిచేసేవాళ్లు తమకవసరం లేదని తేల్చిచెప్పారు. టీఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేసినవాళ్లను ఊరికి వదలబోమని రాహుల్ హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలకు రాహుల్ గాంధీ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు ఎవరు దగ్గరగా ఉంటారో వారికే టికెట్ ఇస్తామని ప్రకటించారు. ప్రజలకు ఎవరు దగ్గరగా ఉంటారో వారికే టికెట్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ విధానాలు, సిద్ధాంతాలు విమర్శించేవారిని ఎంత పెద్దవారైనా సహించమని హెచ్చరించారు.

## రైతులకు ఏకకాలంలో
# రూ.2లక్షల రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి..

కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైతు కూలీలు, కౌలు రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఆదివాసీలకు పోడు భూములపై యాజమాన్య హక్కు ఉంటుందన్నారు. రైతులు పండించిన అన్ని పంటలను ప్రభుత్వమే కొంటుందన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని రేవంత్ వెల్లడించారు. పసుపు రైతులను ఆదుకునేందుకు క్వింటాల్ పసుపును రూ.12వేలకు కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణ అంటే పేగు బంధం.. ఆత్మగౌరవం అని.. రైతుల పక్షాన పోరాడే విషయంపై కాంగ్రెస్ సంపూర్ణ బాధ్యత తీసుకుంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2023లో సోనియమ్మ రాజ్యం వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. హనుమకొండలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. 'వరంగల్ డిక్లరేషన్' ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. చేసే అభివృద్ధి పనుల గురించి ప్రసంగించారు. తెలంగాణ అంటే తమకు ఆత్మగౌరవమని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల కుటుంబాలను కేసీఆర్ ఛిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టులను అన్నింటిని పూర్తి చేస్తామన్నారు. చట్టపరంగా రైతు కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని వివరించారు. సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కాంగ్రెస్ నేతలు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాలు రైతులను మోసం చేశాయని ఆరోపించారు. తెరాస సర్కార్‌కు బుద్ధి చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలో తెరాస రైతులను మోసం చేస్తున్నాయని పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని మోదీ గొప్పగా చెప్పారని... ప్రధాని నిర్వాకం వల్ల రైతుల ఆదాయం తగ్గి... ఖర్చు పెరిగిందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరలు భారీగా పెరిగి సాగు భారమైందని తెలిపారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. రైతు సంఘర్షణ సభ ద్వారా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీలు రైతుల్ని మోసం చేస్తున్నాయి. నరేంద్రమోడీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్నారు. కానీ ఏడేళ్లలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు రైతుల్ని దగా చేస్తున్నాయి. వివిధ తెగుళ్ళు, వ్యాధులు వచ్చి పంటలు పాడైపోతే.. ఎవరూ పట్టించుకోలేదన్నారు. భారతదేశంలో రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. మొత్తం భారతదేశంలో క్రాప్ ఇన్సూరెన్ లేని రాష్ట్రం తెలంగాణ అని నేనడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చిందన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. వరంగల్ సభకు తరలివచ్చిన రైతులకు ధన్యవాదాలు. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడేది వరంగల్ సభే అన్నారు. ఎనిమిదేళ్ళలో ముస్లిం సోదరులను మోసం చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. రాబోయే 2023లో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే. అధికారులు జాగ్రత్తగా వుండాలి. టీఆర్ఎస్ నేతలంతా దోపిడీ దారులే. ల్యాండ్, మైన్స్ అన్నీ దోపిడికి టీఆర్ఎస్ నేతలే కారణం. కాళోజీ మాటల్ని ఆయన గుర్తుచేశారు. కేసీఆర్ నేతలకు బొంద పెట్టాలన్నారు. టీఆర్ఎస్ పార్టీకి ఘోరీ కడతా మన్నారు. రాహుల్ నాయకత్వాన్ని అంతా సమర్ధించాలన్నారు. రైతులు, నిరుద్యోగులు అంతా కలిసి కాంగ్రెస్ ని అధికారంలోకి తెద్దామన్నారన్నారు. వరంగల్ సభ చరిత్రలో నిలిచిపోతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చేందుకు ఈ సభ తొలిమెట్టని స్పష్టం చేశారు. తెరాస సర్కార్‌కు బుద్ధి చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ లక్షల కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. లక్షల కోట్లు ఖర్చు అయ్యాయి కానీ... ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని మండిపడ్డారు.

# బొగ్గు ఉత్పత్తికి ఊతం

మొదటిపేజీ తరువాయి..

థర్మల్ పవర్ ప్లాంట్‌లకు పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను నెరవేర్చడానికి భారతదేశం బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాల పెరుగుదల, పెరిగిన విద్యుత్ డిమాండ్ కారణంగా 2040 నాటికి బొగ్గు అవసరం రెండింతలు కానుందని అన్నారు. అందుకే ఈ సమస్యను అధిమించేందుకు బొగ్గు ఉత్పత్తిని పెంచాలని అన్నారు. విద్యుత్ డిమాండ్ దాదాపు 20 శాతం పెరిగినందున బొగ్గును దిగుమతి చేసుకునే అన్ని ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పని చేయాలని ఆదేశించారు. విద్యుత్ సంక్షోభంలో ఉన్నందున దేశీయ బొగ్గుపై ఆధారపడిన అన్ని రాష్ట్రాలు బొగ్గులో కనీసం10 శాతం దిగుమతి చేసుకోవాలని కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది.

# హైదరాబాద్‌లో రాహుల్‌కు ఘన స్వాగతం

ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన రేవంత్ తదితరులు

ప్రత్యేక హెలికాప్టర్‌లో హన్మకొండకు చేరిక

చంచల్‌గూడ్ జైలు ములాఖత్‌కు దక్కని అనుమతి

రాహుల్ పర్యటనపై ప్రభుత్వ సహాయనిరాకరణ

హైదరాబాద్,మే6: వరంగల్‌లో నిర్వహించనున్న రైతు సంఘర్షణ సభ కోసం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హైదరాబాద్ చేరుకున్నారు.

ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఆయనకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. రాహుల్ గాంధీ శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్‌లో హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. ఆయనతో పాటు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ఉన్నారు. మరోవైపు వరంగల్ సభ కోసం వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు కదిలివచ్చారు. భారీ ర్యాలీలు, కళాకారుల ఆటాపాటలతో సభా వేదిక పరిసరాల్లో సందడి నెలకొంది. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ మళ్లించడంతో పాటు వాహనదారుల పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ప్రత్యేక హెలికాప్టర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ చేరుకున్నారు. రాహుల్‌తోపాటు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రత్యేక హెలికాప్టర్‌లో వరంగల్ చేరుకున్నారు. అనంతరం శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వరంగల్‌కు బయల్దేరారు. మొదట వరంగల్ గాబ్రియల్ స్కూల్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్‌జీపులో ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌కు చేరుకున్నారు. ముఖ్యంగా ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్ నుంచి భారీగా తరలి వచ్చారు.. నల్లగొండ జిల్లా నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెండు వేల వాహనాల్లో జనాన్ని తరలించారు. తెలంగాణలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటనలో ప్రభుత్వం సహాయ నిరాకరణ సాగిస్తోంది. ఓయూలో అనుమతి నిరాకరించిన అధికారులు చంచల్‌గూడ



జైల్లో ఉన్న ఎన్ఎస్‌యూఐ నేతలతో ములాఖత్ అయ్యేందుకు కూడా రాహుల్‌కు అనుమతి లభించలేదు. చంచల్‌గూడ జైలు సూపరిండెంట్ ఈ మేరకు రాహుల్‌గాంధీ ఎన్ఎస్ఐయూ నేతలతో ములాఖత్ అయ్యేందుకు పర్మిషన్ ఇవ్వలేదు. ఇదిలా ఉ ండగా.. ఉస్మానియా యూనివర్సిటీలో రాహుల్ మీటింగ్‌కు వీసీ అనుమతి ఇవ్వని సంగతి ఇదివరకే తెలిసిందే. ఈ క్రమంలో.. కౌన్సిల్ నిర్ణయంపై వర్సిటీలో ఎన్ఎస్‌యూఐ నేతలు నిరసనకు దిగారు. దీంతో వారిని అరెస్ట్ చేసిన పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. వీళ్లతో ములాఖత్ అయ్యేందుకు రాహుల్ గాంధీని అనుమతించాలంటూ కాంగ్రెస్ నేతలు వినతి పత్రం సమర్పించారు. అయినా అధికారులు అంగీకరించలేదు. మరోవైపు వరంగల్‌లో జరిగే రైతుల సంఘర్షణ సభకు హాజరుకానున్నారు రాహుల్ గాంధీ. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఓరుగల్లుకు తరలిపోతున్నాయి. ఇంకోపక్క నల్లగొండ నుంచి అసంతృప్త నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఈ సభకు దుమ్మా కొట్టే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయం

మొదటిపేజీ తరువాయి..

ఈనెల 8న బద్రీనాథ్ ఆలయాన్ని తెరవనున్నారు. గంగోత్రికి రోజుకు 7వేల మందిని.. యమునోత్రికి రోజుకు 4 వేల మంది భక్తులను మాత్రమే అనుమతిస్తున్నారు. కేదార్ నాథ్ ఆలయ దర్శనానికి రోజుకు 12 వేల మందిని అనుమితించనున్నట్లు తెలిపారు. చార్ ధామ్ యాత్రకు వచ్చే భక్తులు గుప్త కాశీ, సోన్ ప్రయాగ్ లోని వైద్య కేంద్రాల దగ్గర హెల్త్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంది. భక్తుల బీపీ చూసి.. ఆరోగ్యం సహకరిస్తే.. వైద్య ధ్రువీకరణ పత్రం ఇస్తారన్నారు. చార్ ధామ్ యాత్రకు డాక్టర్ సర్టిఫికేట్ తప్పనిసరని స్పష్టం చేశారు అధికారులు.

# రాహుల్ రాకపై టీఆర్ఎస్‌లో ఉలిక్కిపాటు

మొదటిపేజీ తరువాయి..

ఉందన్నారు. రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత కూడా ప్రశ్నాస్త్రాలు సంధించారు. మీరు కానీ, మీ పార్టీ కానీ పార్లమెంటులో తెలంగాణ అంశాలు, హక్కులను ఎన్నిసార్లు ప్రస్తావించారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హక్కుల కోసం టీఆర్ఎస్ పోరాడుతుంటే రాహుల్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వరి కొనుగోలు విధానం ఒకేలా ఉండాలని తాము పోరాడుతున్నప్పుడు ఎక్కడికిపోయారని, తెలంగాణ ప్రాజెక్టులకు రావాల్సిన జాతీయ హోదా, రాష్ట్రానికి రావాల్సిన జీఎస్టీ బకాయిలు, నిధుల గురించి టీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తున్నప్పుడు, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు విద్యాసంస్థలు ఇవ్వకుండా మొండి చేయి చూపిస్తున్నప్పుడు ఎక్కడున్నారని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. ఈ మేరకు రాహుల్ గాంధీ పర్యటనపై ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. గౌరవ రాహుల్ గాంధీ, మీరు కానీ మీ పార్టీ కానీ ఎన్నిసార్లు పార్లమెంట్‌లో తెలంగాణ అంశాలను, హక్కులను ప్రస్తావించారో చెప్పండని అంటూ ప్రశ్నలు సంధించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, ఆసరా వంటి పథకాలపై ఆరాతీసి అవి తెలంగాణ ముఖచిత్రాన్ని ఎలా మార్చాయో మీ తెలంగాణ కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకోండి. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను స్ఫూర్తిగా తీసుకుని 11 రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. వాటి గురించి నేర్చుకుని అర్థం చేసుకోవడానికి మీకు కూడా తెలంగాణకు స్వాగతం అంటూ కవిత ట్వీట్ చేశారు. టీఆర్ఎస్ పాలనపై మంత్రి కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ...'మీ పాలనపై ఏం అధ్యయనం చేయాలి కేటీఆర్. రుణమాఫీ హామీ ఎలా ఎగొట్టాలి? ఎరువుల ఫ్రీ హామీని ఎలా అటకెక్కించాలి?. మోదీ ముందు మోకరిల్లి రైతులకు ఉరితాళ్లు ఎలా బిగించాలి?. వరి, మిర్చీ, పత్తి రైతులు ఎలా చస్తున్నారు?.. ఇవే కదా నిజాలు. ఆ నిజాలు మరింత గట్టిగా చెప్పాడానికే రాహుల్ వస్తున్నారని అంటూ రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటనపై మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. ట్విటర్ వేదికగా స్పందించిన రేవంత్.. ఇద్దరికీ పలు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ పాలనపై అధ్యయనం చేసేందుకు వస్తోన్న రాహుల్ గాంధీకి స్వాగతం అంటూ ట్వీట్ చేసిన మంత్రి కేటీఆర్‌కు తనదైన శైలిలో కౌంటర్‌వేశారు. రుణమాఫీ, ఎరువుల ఉచిత హామీ ఎలా ఎగ్గొట్టాలో అధ్యయనం చేయాలా..? అని ప్రశ్నించారు. వరి, మిర్చి, పత్తి రైతులు ఎలా చస్తున్నారో చూడాలా..? అని అడిగారు. మోదీ ముందు మోకరిల్లి రైతులకు ఉరితాళ్లు ఎలా బిగించాలో తెలుసు కోవాలా.. అని రేవంత్ నిలదీశారు. ఈ నిజాలనే మరింత గట్టిగా చెప్పేందుకే రాహుల్ వస్తున్నారని రేవంత్ రెడ్డి స్పష్టతనిచ్చారు. మరోవైపు పలు ప్రశ్నలతో ఎమ్మెల్సీ కవిత చేసిన ట్వీట్‌కు స్పందిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ వ్యతిరేక చట్టాలు తెచ్చినప్పుడు తాము ఎక్కడ ఉన్నారంటూ.. రేవంత్ ప్రశ్నలు సంధించారు. మీ తండ్రి మోదీ ముందు మోకరిల్లి తెలంగాణ నుంచి ఇకపై బాయిల్డ్ రైస్ ఇవ్వబోమని లేఖ రాసి రైతులకు ఉ రితాళ్లు బిగించినప్పుడు మీరు ఎక్కడ ఉ న్నారు..? వరి వేస్తే ఉరే అని మీ తండ్రి ప్రవచనాలు చెప్పి ఆయన ఫాంహౌస్‌లో 150 ఎకరాల్లో వరి పంట వేసినప్పుడు మీరేం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మిరప రైతులు పిట్టల్లా రాలిపోతుంటే ఎక్కడ ఉన్నారు. రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని మీ తండ్రి పచ్చి మోసానికి ఒడిగడితే ప్రశ్నించాల్సిన మీరెక్కడ ఉ న్నారు..? రాష్ట్రంలో రైతులకు అవసరమైన 26 లక్షల టన్నుల ఎరువులు ఉచితంగా ఇస్తామని మీ తండ్రి చెప్పి ఐదేళ్లవుతున్నా.. అర క్వింటాల్ ఎరువులు కూడా ఇవ్వలేదు.. అప్పుడు మీరెక్కడ ఉన్నారు...? అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం రాశులు తడిచి రైతులు బోరున విలపిస్తున్నారు... వారి కష్టం పట్టించుకోకుండా మీరెక్కడ ఉ న్నారు..?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో భాజపాతో కలిసి డ్రామాలాడి ఆలస్యం చేయడం వల్ల చాలా మంది రైతులు ఇప్పటికే మద్దతు ధర కంటే చాలా తక్కువగా 1400 రూపాయలలోపే అమ్ముంటున్నారని రేవంత్? ఆక్షేపించారు. గడిచిన ఎనిమిదేళ్లుగా తెరాస పంచన చేరి... తెలంగాణను వంచన చేశారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం హక్కుగా రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం లాంటివి ఏ ఒక్కటీ తెరాస సాధించలేదని రేవంత్ దుయ్యబట్టారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..



స్పష్టం చేసింది. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా శుక్రవారం నుంచి తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభ మయ్యాయి. పరీక్ష కేంద్రాల్లో క్లీన్ అండ్ గ్రీన్‌తోపాటు శానిటైజేషన్ కార్యక్రమాలు పరీక్షలు పూర్తయ్యే వరకు కొనసాగే విధంగా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. విద్యార్థుల మధ్య భౌతిక దూరం ఉండేలా సిట్టింగ్ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ.. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలున్న వారికి ప్రత్యేకంగా ఐసోలేషన్ గదులు ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రం ఆవరణలో, బయట నీడ లేకుంటే ప్రత్యేక షామియానాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంది. విద్యుత్, తాగునీటి సౌకర్యంతోపాటు అత్యవసర వైద్య సేవల కోసం ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. డీహైడ్రేషన్ నుంచి విద్యార్థులను రక్షించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. పరీక్ష కేంద్రంలో వాటర్ బాటిల్ మాత్రమే అనుమతిస్తారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను లోనికి అనుమతించరు. ఇకపోతే తెలంగాణలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈనెల 24 వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,443 ఇంటర్ పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. రాష్ట్రవ్యాప్తంగా 1443 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా అన్ని గ్రూపులకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 9.07 లక్షల మంది హాజరుకానున్నారు. 150 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లు, 75 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతించొద్దని నిర్ణయించారు. విద్యార్థుల ఓఎంఆర్ షీట్లలో తప్పులు దొర్లితే అక్కడికక్కడే సరిచేసి ఇవ్వనున్నారు. అన్ని కేంద్రాల్లో విద్యుత్తు, మంచినీటి సదుపాయాలు ఉంటాయి. అత్యవసర వైద్య సేవల కోసం ఆశావర్కర్లు, ఏఎన్ఎం సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా శుక్రవారం నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి మొత్తం 9లక్షల 14వేల 423 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వృత్తి విద్య పరీక్షలను 87, 435 మంది రాయనున్నారు. ఈ పరీక్షలకు గాను అధికారులు 1,456 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనున్నాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. పదో తరగతి పరీక్షల్లో వరుసగా ప్రశ్న పత్రాలు లీక్ కావడంతో ముందస్తుగా అధికారులు పరీక్ష కేంద్రాల్లో గట్టి చర్యలు తీసుకున్నారు.



## దళిత బంధు.. దేశానికే ఆదర్శం..
### - ఎంపిపి జవ్వాజి రేవతి

**కథలాపూర్ మే 06 (ప్రజామంటలు):** దళిత బంధు పథకం దేశానికే ఆదర్శం అని మండల ఎంపిపి జవ్వాజి రేవతి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషద్ కార్యాలయంలో పెగ్గెర్ల, దుంపేట, దులూరు,సిరికొండ, తకల్లపెల్లి గ్రామాలకు చెందిన ఐదుగురు దళిత బంధు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు అందిస్తున్న గొప్ప మహనీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రవీణ్, జవ్వాజి గణేశ్, ఈ.సి లక్ష్మయ్య, తౌకీర్, తదితరులు పాల్గొన్నారు.

**మే 9 నుండి జనగామలో "టెట్ 2022 ఉచిత శిక్షణ తరగతులు" తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8:00 గంటల నుండి 11.30 గంటల వరకు హన్మకొండ రోడ్డులో గల ఆర్యభట్ట (మహర్షి) పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డి.శ్రీనివాస్, కుర్రెముల యాదగిరి, బి.లక్ష్మయ్య, ఎన్.ఎన్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్దులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.**



కథలాపూర్ మండలం తాండ్రియాలలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించిన జవ్వాజి ఎంపిపి రేవతి. పాల్గొన్న వైస్ ఎంపిపి కిరణ్ రావు, సర్పంచ్ గడీల గంగ ప్రసాద్, ఏ.పి.ఎం నరహరి, సి.సి అశోక్, ఏ.ఈ. ఓ,వి.ఓ. ఏ లు లక్ష్మి, రమ్య, రైతులు, మహిళలు తదితరులు.



మాజీమంత్రి స్వర్గీయ యం. సత్యనారాయణ రావు మనువడు యం. రోహిత్ రావు ఆధ్వర్యంలో రైతు సంఘర్షణ సభకు తరలివెళ్లిన కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణులు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, రహెమత్ హుస్సేన్, చెర్ల పద్మ, శ్రావణ్ నాయక్, మామిడి అనిల్, అబ్దుల్ రెహమాన్, బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, ముస్తాక్ అహ్మద్, ఖాద్రీ, ఎ. మల్లేశం



జగిత్యాల జిల్లాకు 'బిసి స్టడీ సర్కిల్' మంజూరు చేసిన బీసీ సంక్షేమం, ఆహారం మరియు పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి గంగుల కమలాకర్‌ని వారి నివాసంలో కలిసి పూలమొక్కను అందజేసి, ధన్యవాదాలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

## ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్

**చిగురుమామిడి మే 06 (ప్రజామంటలు):** మన ఊరు మన బడిలో భాగంగా చిగురుమామిడి మండలంలో మొదటి దఫా లో ఎంపికైన చిగురుమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముల్కనూర్, ఇందుర్తి చిగురుమామిడి గ్రామాల్లో గల మండల ప్రాథమిక పాఠశాలలను సమగ్ర శిక్ష రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ పెగడ రాజీవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ప్రతిపాదించిన



పనుల వివరాలు, వాటి అంచనాలను పరిశీలించారు. అనంతరం మండల వనరుల కేంద్రం, మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతిలో విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అలాగే పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సెక్టోరల్ అధికారి ఆంజనేయులు, ఎంపీడీవో నరసయ్య, మండల విద్యాధికారి విజయలక్ష్మి, ఏఈ కృష్ణమూర్తి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు, యం. శోభారాణి, బి. నరసింహారెడ్డి, జలపతి రెడ్డి, సరళాదేవి, సిఆర్పీ బెజ్జంకి ఆంజనేయులు పాల్గొన్నారు.

## వ్యవసాయం చేయడం తెలియని వెంకట్రావు

**ఓ జూదగాన్ని జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షునిగా కొనసాగించడంలో మర్మం ఏమిటీ?**

**స్థానిక ఎమ్మెల్యే కు సూటి ప్రశ్న**

**కోరుట్ల మే 06 (ప్రజామంటలు):** రైతులకు సేవ చేయడాని కె రైతు బందు సమితి లను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న వాస్తవమ్. అందుకు పూర్తిగా విరుద్ధంగా ఉందని అందుకు నిదర్శనం జగిత్యాల జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు గా కోరుట్ల నియోజకవర్గం కు చెందిన చీటీ వెంకట్రావు ను కొనసాగించడమే అని కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లు అన్నారు. కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... కోరుట్లకు చెందిన చీటీ వెంకట్రావు పేకాట ఆడటం శివారు ప్రాంతాల్లో ఓపెన్ పేకాట క్లబ్ లు నిర్వహించడం చేస్తుంటాడని అలాంటి వ్యక్తిని స్థానిక ఎమ్మెల్యే కె విద్యాసాగర్ రావు సిఫారసు చేసి జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులుగా నియమించారని స్వతహాగ వ్యవసాయం చేయడం తెలియని వెంకట్రావు ఎప్పటిలాగే జూదం ఆడటం జూద నిర్వహన లాంటి కార్యక్రమలు చేస్తున్నాడని అందుకు నిదర్శనమే ఇటీవల కోరుట్ల పట్టణ సమీపంలో ని గుమ్లా పూర్ మామిడి తోటలోని పేకాట స్థావరముపై కోరుట్ల పోలీస్ లు దాడి జరిపి నకేసు లో జగిత్యాల జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు చీటీ వెంకట్రావు 10 నెంబర్ నిందితుడు అని రాజం గంగాధర్ లు అన్నారు. ఇలాంటి వ్యక్తిని ఇంకా ఆ పదవి లో కొనసాగించడంలో మర్మం ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పేకాట క్లబ్ లను మూసి వేయిస్తే కోరుట్ల నియోజకవర్గంలో మాత్రం పేకాట క్లబ్ లను మూసి



వేయడం కాకుండా జూదగాళ్ళకు పదవులు ఇస్తు జూదం ను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ విషయం లో స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని చీటీ వెంకట్రావును పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఉర్దూలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణ

**కెసిఆర్ మత రాజకీయాలకు పరాకాష్ట..!?**

**కరీంనగర్ మే 06 (ప్రజామంటలు):** దేశంలో ఎక్కడా లేని విధంగా, ఓ వర్గానికి మేలు చేకూర్చే విధంగా మత ప్రాతిపదికన ఉర్దూ భాషలో గ్రూప్ - 1 పరీక్షలు రాయడానికి అనుమతి ఇస్తూ జీవో తీసుకురావడం దారుణమని, కేసీఆర్ సర్కార్ మత రాజకీయాలకు ఇది పరాకాష్టగా నిలుస్తుందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మండిపడ్డారు. గ్రూప్1 పరీక్షలు ఉర్దూలో రాయడానికి అనుమతినిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రంసమర్పించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కెసిఆర్ మత రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఓ వర్గానికి మేలు చేయడానికి తాపత్రయ పడుతూ మరో వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యంగా ఎప్పుడూ లేని విధంగా ఉర్దూ భాషలో గ్రూప్ వన్ పరీక్షలు రాయడానికి అనుమతిస్తూ కెసిఆర్ ప్రభుత్వం జీవో తీసుకరావడం వెనుక ఉద్దేశం ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మత భాషా ప్రాతిపదికన పరీక్షలు నిర్వహించడం దేశంలో ఎక్కడా ఇప్పటివరకు జరగలేదని, కెసిఆర్ ప్రభుత్వం ఇట్టి సంస్కృతికి ఆజ్యం పోయడం ఆవర్గ మెప్పు కోసమేనని మండిపడ్డారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం కెసిఆర్ మత



రాజకీయాలు చేస్తూ, ఉర్దూ భాషలో పరీక్షలు నిర్వహించడానికి జిఓ తీసుకురావడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ సర్కార్ తెచ్చినా ఉర్దూ పరీక్షల నిర్వహణ జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే బీజేవైఎం నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాయత్రి, జిల్లా కార్యదర్శి నికేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్, జోన్ అధ్యక్షులు అశోక్, అనిల్, ఉపాధ్యక్షులు వినయ్‌లు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్ రైతు సంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**కరీంనగర్ మే 06( ప్రజామంటలు):** వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించ తలపెట్టిన రైతు సంఘర్షణ సభకు శుక్రవారం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట జెండా ఊపి వాహన ర్యాలీని కరీంనగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ సుప్రభాత రావు, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రభాత రావు, కోమటిరెడ్డి లు మాట్లాడుతూ.... నల్ల చట్టాలు తెచ్చి రైతుల జీవితాలతో అటు దేశంలో బిజెపి ప్రభుత్వం.. ఇటు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడు తున్నాయని ఆరోపించారు. మోదీ, కేసీఆర్ లను గద్దె దించేందుకే, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చరిత్రలో వరంగల్ సభ నిలిచిపోయేలా రైతు సంఘర్షణ పేరుతో నిర్వహిస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాబోయే రోజుల్లో రైతుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ఏం చేయబోతోంది అనే అంశాన్ని రాహుల్ గాంధీ వరంగల్ సభ వేదిక నుంచి రైతు డిక్లేరేషన్ ప్రకటిస్తారని చెప్పారు. నాయకులు సమద్ నవాబ్, రహ్మత్ హుస్సేన్, చెర్ల పద్మ, యండి తాజ్, శ్రావణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లింగంపెల్లి బాబు, సయ్యద్ అఖీల్, కుర్ర పోచయ్య, దండి రవీందర్, ముక్కా భాస్కర్, సత్యనారా యణ రెడ్డి, విలాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బాలబద్రి శంకర్, కొరివి అరుణ్, నిహాల్, దన్న సింగ్, విక్టర్, పొరండ్ల రమేష్, జీడి రమేష్, అజ్మత్, జీలకర్ర రమేష్, ముక్క భాస్కర్, శేఖర్ బాబు, సలీమొద్దిన్, కీర్తి కుమార్, తమ్మడి ఏ్రజా, శహింషా, నదీమ్, చాంద్, మేకల నర్సయ్య, శబనా మహమ్మద్, ఆస్తపురం రమేశ్, షాహిద్ ఆఫ్రిది, జాఫర్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కెఎల్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రారంభం

**హైదరాబాద్ మే 06 (ప్రజామంటలు):** గ్రాడ్యుయేషన్ మరియు ఉన్నత విద్య కోసం దేశంలో సుప్రసిద్ధ యూనిర్శిటీలలో ఒకటైన కెఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ నేడు కెఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ను ప్రారంభించింది.




అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన వ్యాపార కోర్సులు కోసం ప్రత్యేకంగా అంకితం చేయబడిన అల్ట్రా మోడ్రన్ బీ-స్కూల్ కెఎల్ హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్. హైదరాబాద్‌లోని కొండాపూర్ వద్ద కార్పోరేట్ కార్యాలయాల సమీపంలో ఏర్పాటుచేయబడిన కెఎల్ హెచ్ జీబీఎస్, టాప్ ర్యాంకింగ్ ప్రోగ్రామ్‌లను అందించడంతో పాటుగా న్యాక్ మరియు ఎన్ఐఆర్ఎఫ్ నుంచి ప్రతిష్టాత్మకమైన అక్రిడిటేషన్‌లను సైతం కలిగి ఉంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కెఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పి. సారధి వర్మ మాట్లాడుతూ "నూతన కెఎల్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ వద్ద మేము విద్యార్థుల కెరీర్‌ను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు, పరిశ్రమ అవసరాలకను గుణంగా థియరీ, ప్రాక్టిస్‌ను అత్యాధునిక సాంకే తికతో మిళితం చేస్తున్నామని అన్నారు.

ప్రతి చోటా అత్యధిక వేగంతో ఇంటర్నెట్ లభించనుంది. అంతేకాదు, విద్యా ప్రయత్నాలు, శారీరక, మానసిక సంక్షేమాన్ని సమ తుల్యం చేసేలా ఈ బీ-స్కూల్ పలు రిక్రియేషనల్ యాక్టివిటీస్ అందిస్తుంది" అని కె.ఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కార్య దర్శి కాంచన లత అన్నారు. నైపుణ్యంపై దృష్టి సారించిన, లీన మయ్యే కరిక్యులమ్‌కు స్కూల్ యొక్క అత్యాధునిక మౌలిక వసతులు, అపార నైపుణ్యం కలిగిన ప్రొఫెసర్లు, ఉల్లాస భరితమైన అంతర్గత వాతావరణం మరియు లక్ష్య - ఆధారిత అభ్యాసం వంటివి మద్దతునిస్తూ ప్రొఫెషనల్స్, రేపటి భవి ష్యత్ నిర్దేశకులకు ఆదర్శవంతమైన ఎంపికగా నిలుస్తుంది.

## మానవత్వాన్ని చాటుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**కరీంనగర్ రూరల్ మే 06 ( ప్రజామంటలు):** రామడుగు రైతు వేదిక వద్ద రోడ్డు ప్రమాదంలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పొన్ను దేవయ్య తీవ్రగాయాల పాలయ్యాడు. నియోజక వర్గ పర్యటనలో ప్రమాద సంఘటన గమనించిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తన కారు ఆపి ప్రమాదం గురించి తెలుసుకుని గాయపడిన వ్యక్తిని పరామర్శించి స్వయంగా అంబులెన్స్‌లో ఎక్కించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ను అభినందించారు.





## వర్షకొండలో వరిధాన్యం కొనుగోలు కేంద్రము ప్రారంభం

**ఇబ్రహీంపట్నం మే 06 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం వర్షకొండ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రము ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కంఠం భారతి, సొసైటీ చైర్మన్ బద్దం గోపి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పొనకంటి చిన్న వెంకట్, ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న, నాయకులు దొంతుల తుకారాం, నేమూరి సత్యనారాయణ, కంఠం రమేష్, దశరథం , వేముల సుగుణాకర్ రావు, రమేష్, నర్సయ్య, గంగాధర్, పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరుల జయంతిని శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య బ్రహ్మ జ్ఞాన చక్ర పీఠం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని వైశ్య భవన్లో నిర్వహించారు. ఉదయం మాతలచే కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, కనకధార స్తోత్ర సహిత మూలమంత్ర హవనము నిర్వహించారు. శ్రీమాన్ నంబి వేణుగోపాల్ ఆచార్య పాల్గొని జగద్గురువు శంకరాచార్య జీవిత విశేషాలు తెలియజేశారు.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడే నిరుద్యోగ యువత భవిష్యత్తును కాక్షించి జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్‌ను మంజూరు చేయించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తమ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపిన టీ బీసీ జేఏసి రాష్ట్ర అద్యక్షుడు హరి అశోక్ కుమార్



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కొడిమ్యాల మే 06 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేతుల మీదుగా బూరుగుపల్లి లోని తన క్యాంప్ ఆఫీసులో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ



చేశారు. వారి వెంట కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణరావు, సర్పంచ్ బొజ్జ నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు పర్లపల్లి ప్రభాస్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నేరెళ్ల మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోలకాని సత్యం, యూత్ ఉపాధ్యక్షుడు లింగంపల్లి నరేందర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అక్బర్ ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి గుడికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

కొడిమ్యాల మే 06 (ప్రజామంటలు): కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు చెప్యాల గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ భూమి పూజ చేశారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, స్థానిక సర్పంచ్ ఊట్కూరి రాజశేఖరరెడ్డి, ఎంపిటిసి ఊట్కూరి మల్లారెడ్డి, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు గంగాధర సురేష్, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు అక్బర్, గౌడ సంఘం నాయకులు గోనె పల్లి సత్తయ్య గౌడ్, కత్తి చంద్రయ్య గౌడ్, గోనెపల్లి లచ్చయ్య గౌడ్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ దేవాలయ పునః ప్రతిష్ట - 12వ వార్షికోత్సవ వేడుకలు

**కొడిమ్యాల మే 06 (ప్రజా మంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో ఆలయ పునః ప్రతిష్ట 12వ వార్షికోత్సవ వేడుకలను శ్రీ హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం స్వామివారికి అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, చందన అభిషేకం, నవగ్రహ హెూమం, సామూహిక హనుమాన్ దండకం, చాలీసా పారాయణం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు, హనుమాన్ సేవ సమితి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కరోనా మరణాలు దాచేస్తే దాగవు !

భారత ప్రజల ప్రస్తుత పేదరికం అంటే ఏమిటో చూస్తున్నారు. నిరుద్యోగం అంటే ఏమిటో చూస్తున్నారు. ఉపాధి లేకపోవడం, వలసబాట పట్టడం, ఆకలి కేకలు వేయడం... పెరిగింది. ఏ నాగరీక దేశమూ ఎన్నడూ చవిచూడని విధంగా ప్రస్తుతం భారతదేశం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. మరీ ముఖ్యంగా రెండున్న రేళ్లుగా కరోనా దెబ్బతో ప్రజలు విలవిల్లాడి పోతున్నారు. అయినవారిని పోగొట్టుకోవడమే కాదు..వారితో పాటు డబ్బును పోగొట్టుకున్నారు. ప్రాణాలను రక్షించుకోవడానికి ఒక్కో కుటుంబం లక్షల్లో అప్పులు చేసింది. ఆస్పత్రులకు చెల్లించడానికి ఉన్న ఆస్తులను తెగనమ్మారు. కనీసం ఒక్కో కుటుంబం 10 నుంచి 25 లక్షల వరకు తగలేశారు. ఇంతకుమించి కూడా ఖర్చు పెట్టిన కుటుంబాలు ఉన్నాయి. ఇందులో బతికిన వారు బతికారు. పోయినవారు పోయారు. ఇప్పుడా కుటుంబాలు దీనస్థితిలో ఉన్నా ఆదుకునే పాలకులు లేరు. అంతేనా అంటే సుప్రీం ఇవ్వమన్న 50వేల పరిహారం కూడా ఇవ్వడం లేదు. మరీముఖ్యంగా కరోనా మరణాలను కూడా దాచిపెట్టి ప్రభుత్వాలు ప్రజలకు ద్రోహం చేశాయి. గత పాతికేళ్లలో ఒక యూరోపియన్ దేశ జనాభాతో సమానమైన భారత జనాభా ఆకలి మరణాల వెల్లువలో కొట్టుకుపోయింది. భారత్‌లో ఇంత కటిక పేదరికానికి, కరువు కాటకాలు పదేపదే సంభవించడానికి కారణాలు ఏమిటన్న అంచనాలు వేయడానికి పాలకులకు తీరిక లేదు. ఆసక్తి అంతకన్నా లేదు. జనాభా పెరుగుదలే కారణమని, ఈ పరిణామం అనివార్యంగా కరువు కాటకాలకు దారితీస్తుందని అంటున్నారు. అయితే జనాభా పెరుగుదల కూడా కారణమైనా దానిని అరికట్టడానికి కూడా చర్యలు తీసుకోవాలి. నిజానికి వలసదాడులు లేకపూర్వం భారత్ బంగారు దేశంగా ఉండేది. ముస్లింల దాడులు, పరాయి దేశాల దాడులు, బ్రిటిష్ సామ్రాజ్యాలతో మొదలైన పతనం నేటికీ కొనసాగుతోంది. భారత్‌ను అన్నిరంగాల్లో వలస పాలకులు దెబ్బతీసారు. ఈ క్రమంలో స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల సంబరాలు పేరిట ఆజాదీకా అమృతోత్సవం జరుపుకుంటున్న వేళ ప్రపంచ ఆరోగ్య సంస్థ కరోనా మరణాలపై వెల్లడించిన గణాంకాలు కొద్దిగా నిజాలకు దగ్గరగా ఉన్నాయి. అయితే ఈ లెక్కలను సహజంగానే ఘనత వహించిన మోడీ ప్రభుత్వం కొట్టి పారేసింది. ఆయన బాటలోనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరోనా మరణాల లెక్కలు దాచాయి. అయితే లెక్కలు దాచినంత మాత్రాన నిజాలు దాగవు. చనిపోయిన వారు లేచిరాకున్నా ఏ ఊరుకు వెళ్లినా, గల్లీకి వెళ్లినా ఆయా కుటుంబాలు తమవారి మరణాల గురించి లెక్కలు చెబుతారు. కరోనా కాటుతో మనదేశంలో 47లక్షల మందికిపైగా మరణించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్ఓ ప్రకటించింది. ఈ మేరకు రూపొందించిన నివేదికను విడుదల చేసింది.ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధిక మరణాలు మనదేశంలో చోటుచేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన 4,81,000 కరోనా మృతుల సంఖ్యతో పోలిస్తే ఇది 10 రెట్లు ఎక్కువ. దీంతో ఈ నివేదిక తీవ్ర కలకలం రేపింది. నివేదిక విడుదలైన కొద్ది సేపటికే కేంద్ర ప్రభుత్వం తీవ్రం గా స్పందించింది. మరణాలను ఏ ప్రాతిపదికన నిర్ధారించారని ప్రశ్నించింది. కరోనా మరణాల విషయంలో మొదటి నుండి పారదర్శకంగా ఉన్నామని, మృతుల సంఖ్యను తక్కువ చేసి చూపే ప్రయత్నం ఎక్కడా చేయలేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. 2020 జనవరి ఒకటవ తేది నుండి 2021 డిసెంబర్ 31 వ తేది వరకు దేశ వ్యాప్తంగా 4.81 లక్షల కరోనా మరణాలు మాత్రమే చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, అదే సమయంలో 47 లక్షల మందికి పైగా కరోనా బారిన పడి మరణించారని డబ్ల్యుహెచ్ఓ తాజాగా ప్రకటించింది. కరోనా వైరస్‌తో పాటు దాని కారణంగా వివిధ రకాల వ్యాధుల బారిన పడి మరణిం చిన వారిని కూడా కోవిడ్ మృతుల జాబితాలోనే చేర్చినట్లు డబ్ల్యుహెచ్ఓ



నివేదికలో వివరిం చింది. అయితే, నాలుగైదు రోజుల క్రితం కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో 2020వ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 81 లక్షల మంది వివిధ కారణాలతో మరణించారని పేర్కొంది. ఈ సంఖ్య ప్రతి ఏడాది చోటుచేసుకునే మరణాల కన్నా 6శాతం ఎక్కువ. ఈ ఆరుశాతం మంది కరోనాతో మరణించి ఉంటారన్న విశ్లేషణలు వచ్చాయి. ఆ సంఖ్యతో పోల్చుకున్నా కూడా డబ్ల్యుహెచ్ఓ తాజా నివేదికలో పేర్కొన్న సంఖ్య చాలా ఎక్కువ. అయితే అనేక స్వచ్ఛంధ సంస్థలు కూడా కరోనా మరణాల గురించి అప్పట్లోనే లెక్కలు చెప్పాలి. 50 లక్షలకు పైగానే మరణాలు సంభవించాయని పేర్కొంది. నిజానికి అన్ని దేశాలు కూడా కరోనా మరణాల లెక్కలను తక్కువ చేసి చూపే ప్రయత్నాలే చేశాయి. అంటే కరోనా ప్రభావం తక్కువని చెప్పడా నికి నానాతంటాలు పడ్డాయి. డబ్ల్యుహెచ్ఓ సవరించిన లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 1.50 కోట్ల మంది కరోనా రక్కసి బారినపడి మరణించారు. దిగువ మధ్యతరగతి ఆదాయ దేశాల కు చెందిన 53 శాతం ఈ వ్యాధి బారిన పడి ప్రాణాలు కోల్పోయారని, ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశాలకు చెందిన వారు28 శాతం మంది, అధికాదాయ దేశాల వారు 15శాతం మంది కరోనా బారినపడి మృతి చెందినట్లు డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. అల్పాదాయ దేశాల్లో 4 శాతం కరోనా మరణాలు సంభవించాయి. ఇదిలావుంటే కరోనా మహమ్మారి మిగిల్చిన విషాదం ఇంతని చెప్పడానికి లేదు. అన్ని రంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బకొట్టింది.. వైద్య రంగంలోని లోటును కళ్లకు కట్టింది.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మహమ్మారి బారినపడి కోలుకోగా.. దాదాపు కోటిన్నర మంది ప్రాణాలు వదిలారు. కరోనా కారణంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా 1.49 కోట్లమంది ప్రపంచవ్యాప్తంగా ప్రాణాలు విడిచినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. దేశాలవారీగా వివరాలను కూడా వెల్లడించింది. ఈ లెక్కలు తప్పని చెప్ప డానికి లేదు. విలయం తాలూకు విషాదాలు ఇంకా వెన్నాడుతూనే ఉన్నాయి. కోట్లాది కుటుంబాలు ఇంకా విషాదం నుంచి తేరుకోలేదు. ఈ క్రమంలో తగిన చర్యలు తీసుకుని ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. పెరుగుతున్న ధరలను, నిరుద్యోగాన్ని కంట్రోల్ చేయాలి. ఉపాధి అవకాశాలను పెంచాలి. సామాన్యులకు బతకగలిగేలా భరోసా ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వాల చిత్తశుద్ధి బయటపడుతుంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

## దెయ్యం లేదు అంతా ఉత్తదే...!

చాలాకాలం కిందట రంగస్థలం అనే ఒక ఊరు ఉండేది . ఆ ఊరికి సమీపంలో ఒక కాష్టాల గడ్డ ఉండేడిది. అది చాలా పెద్ద ఊరే కావడంతో నెలకు ఒక్కరన్న చనిపోయేది. దాని పక్కనే బొందల గడ్డ కూడా ఉండేది. ఆ ప్రాంతంలో దెయ్యాలు తిరుగుతాయని చాలామంది నమ్మిక. పొద్దుగూకేతే చాలు, అటు వైపు ఎవరు కూడా వెళ్లేవారు కాదు. పగటిపూట కూడా ఒంటరిగా వెళ్తే అప్పుడప్పుడు భయపడేవారు. దాని పక్క పొంటే బావుల కాడికి పోవడానికి, వేరే



ఊరుకు పోవడానికి తొవ్వ ఉండేది.

బుచ్చిబాబు అనే విద్యార్థి ఆ ఊళ్లే బడిలో ఏడో తరగతి చదివేది . అతడు వాళ్ళ అమ్మమ్మ దగ్గర ఉండి చదువుకుంటుండే. ఒక రోజున వాళ్ల తాతయ్య పొరుగు ఊరికి పోయి చీకటి పడ్డ దాకా కూడా రాలేదు. అతడు రావాలంటే ఆ స్మశానం పక్కన ఉన్న దారి వెంటే రావాలి. అమ్మమ్మ భయపడుతూ తన భర్త రాని సంగతి ఊర్లో అందరికీ చెప్పింది. అందరూ కాగడాలు వేసుకుని ఆ బాట పొంటి వెళ్లారు. వారి వెంట బుచ్చిబాబు కూడా వెళ్ళాడు. అక్కడికి వెళ్లి చూడగా తాతయ్య ఆ స్మశాన వాటిక దగ్గర్లోనే కింద పడి ఉన్నాడు. ముఖంపై నీళ్లు చల్లగానే లేచాడు. ఏమైంది అని అడిగితే నాకు ఒక దెయ్యం కనిపించింది. భయపడి కింద పడిపోయాను అని చెప్పిండు. గ్రామస్తులంతా ధైర్యం చెప్పి మెల్లగా ఇంటికి తీసుకు వెళ్లారు.

ఇంటికి పోయి అన్నం తిన్నంక, " తాతా నీవు ఆ దెయ్యాన్ని చూశావా..? " అని మనవడు బుచ్చి బాబు గుచ్చి గుచ్చి అడిగిండు. హా..! చూశా.. నేను వస్తుంటే కాష్టాల గడ్డలో దగ్గరగా దెయ్యం మెరుస్తుంది. మంట కనిపించింది. నాకు వెంటనే భయమేసింది. హడావిడిగా వస్తూ వస్తూనే కింద పడిపోయాను" అన్నాడు తాత. ఆ మాటలు విన్న మనుమడు అట్ల కాదు తాత... మా బల్లె సైన్స్ సారు దయ్యం ఉండదని చెప్పాడు. నువ్వేమో దయ్యం అంటున్నావు. సార్ మాట నమ్మాలా... నీ మాట నమ్మాలా...? అని ప్రశ్నించాడు. ఈ రాత్రికే అక్కడికి అందరము వెళ్లి చూద్దాం పద, అని అడిగిండు. వద్దు వద్దు అని తాత వారించిండు. కానీ పట్టుదల వదలని మనవడు అమ్మమ్మ తో కలిసి ఊరు జనాన్ని వెంట తీసుకెళ్లి స్మశాన వాటిక చేరాడు. "తాత! నీకు ఎక్కడ కనిపించింది దెయ్యం చూపించు" అనిండు. ఇగో ఇక్కడే చూశా... తెల్లగా మెరిసింది అని అందరితో చెప్పిండు. దూరంగా ఉన్నప్పుడు కొంచెం మెరుపు కనిపించింది. కందెనలు, కాగడాలు పట్టుకుని దగ్గరకు వెళ్ళిన కొద్దీ మెరుపు తగ్గింది. తీరా దగ్గరకు పోయి చూస్తే అక్కడ చనిపోయిన వారి ఎముకుల కుప్ప కనిపించింది. అదే అప్పటిదాకా మెరిసింది అని అనుకున్నారు. అందులోనే ఉన్నదేమో దయ్యం అని కొంతమంది అనుకోసాగారు. లేదు.. లేదు... ఎముకలలో సహజంగా భాస్వరం ఉంటుంది, అది చీకటిలో మెరుస్తుంది అని మా సార్ చెప్పాడు. అదే నిజమైంది. "దెయ్యం లేదు గియం లేదు అంతా ఉత్తదే" అని బుచ్చిబాబు గట్టిగా చెప్పిండు. తెల్లారినంక బల్లెకువోయి జరిగిన విషయం అంతా సైన్స్ టీచర్ కు పూసగుచ్చినట్లు చెప్పిండు. "సార్ మీరు జర మా వాడకు వచ్చి దెయ్యము లేని సంగతి అందరికీ విడమర్చి చెప్పిండి అని జాలిగా అడిగిండు. వెంటనే ఆ సారు వెళ్లి అవగాహన చేసాడు. ఇక అప్పటినుండి ఎవరూ భయపడలేదు. బుచ్చిబాబు తెలివికి, ధైర్యానికి అటు గ్రామస్తులు,ఇటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ తెగ మెచ్చుకున్నారు.

– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి.9441561655

## కరోనాతో దెబ్బతిన్న ఆర్థికరంగం

### నేటికీ కొనసాగుతున్న దుర్భర పరిస్థితులు

### రైతులను ఒడ్డుకు చేరిస్తేనే మంచి ఫలితాలు

న్యూఢిల్లీ,మే6 : కరోనా కారణంగగా మనార్థికరంగం తీవ్రంగా దెబ్బతిన్నది. అంతేకాదు ఉపాధి, ఉద్యోగ రంగాలను తీవ్రంగా దెబ్బతీసింది. ప్రజలు ప్రాణాలు కోల్పోయినా పట్టించుకున్న పాపాన పోలేదు. పందొమ్మిదవ శతాబ్ది చివరి దశలో సంభవించిన కరువు కాటకాలు చాలా తీవ్రమైన ప్రభావం చూపాయి. ప్రాచీన, నవీన యుగాలలో ఎక్కడా అటువంటి వైపరీత్యాలు నెలకొనలేదు. 1877-1900 సంవత్సరాల మధ్య సంభవించిన కరువుకాటకాలు మొత్తం కోటిన్నర మంది భారతీయులను బలిగొన్నాయని చరిత్ర చెబుతోంది. ఇకపోతే జనాభా పెరుగుదల రేటు కూడా ఆందోళన కలిగిస్తోంది. దీంతో మరణాలను ప్రజలు కూడా పట్టించుకోవడం లేదు. వాస్తవానికి భారత్‌లో జనాభా పెరుగుదల ఊహించని విధంగగా చేరుకుంది. అయితే మనదేశంలో ఆహారధాన్యాలు ఉత్పత్తి చేస్తున్న రైతులు తమ స్వేదాన్ని చిందించి అన్నాన్ని అందిస్తున్నారు. కరోనా సంక్షోభంలోనూ వారు తమ కష్టాన్ని దాచుకోలేదు. భారతీయ రైతులు తమ భవిష్యత్తు గురించి పట్టించుకోకున్నా..దేశ భవిష్యత్ గురించి ఆలోచిస్తారు. పంటలు బాగా పండినప్పుడు కూడా తమ కోసం ఆదా చేసుకోరు. అందుకే పంటలు దెబ్బ తిన్నప్పుడు వారు అన్ని విధాల నష్టపోతు న్నారు. ప్రపంచంలో భారతీయ రైతులు అంత కష్ట జీవులు, పొదుపరులు మరే దేశంలోనూ ఉండరు. అందుకే వడ్డీవ్యాపారస్తులు భారతీయ రైతులను మోసపూరితంగా నిత్య రుణగ్రస్తులుగా ఉంచుతున్నారనేది నిష్టురసత్యం. బ్రిటిష్ వారి పాలనలో భారతదేశ సంపద పలు విధాల కుంచించుకు పోయిందన్నది ఎవరూ విస్మరించలేని సత్యం. పద్దెనిమిదో శతాబ్దిలో భారతదేశం గొప్ప వ్యవసాయక దేశమే కాకుండా గొప్ప వస్తు తయారీ కేంద్రంగా కూడా ఉండేది. భారతదేశ వ్యవసాయక, పారిశ్రామిక ఉత్పత్తులు ఆసియా, ఐరోపా మార్కెట్లలో వెల్లువెత్తేవి. అయితే ఈస్టిండియా కంపెనీ, బ్రిటిష్ పార్లమెంటు వంద సంవత్సరాల క్రితం అనుసరించిన స్వార్థపూరిత వాణిజ్య విధానాలతో భారత్ ఆర్థికంగా సర్వనాశనమయింది. ఇప్పుడు ఇవే విధానాలను నేటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్నారు. రైతులను ఒడ్డున పడేసే చర్యలకన్నా..వారితో కార్పోరేట్ కంపెనీలకు ఊడిగం చేయించే యత్నాలు చేస్తున్నాయి. ఈ విధానం పోతేనే భవిష్యత్ బాగుంటుంది. అన్నదాతలు కూడా కడుపునిండా భోంచేస్తారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటల ను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబం ధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సాగుచట్టాలను బలవంతగా రుద్దిన కేంద్రం ..పంటల కొను గోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించలేదు. దీనిపై చర్చించాలన్న టిఆర్ఎస్ డిమాండ్‌తో ఆందోళన చేస్తున్నా విపక్షాలు మూకుమ్మడిగా కలసి రాలేదు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. పెట్రో ధరలను పెంచుతూ పోతే ప్రజలు ఏం కావాలన్న కనీస జ్ఞానం కూడా పాలకులకు ఉండడం లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీ లు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోద యోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది.

## విశ్వజనీయ మహాత్ముడు విశ్వకవి రవీంద్రుడు

### మే 7.. రవీంద్ర కవీంద్ర జయంతి

జాతీయ గీత సఅష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వ కవిగా ప్రపంచ వ్యాపిత గుర్తింపు పొందారు. వంగదేశంలో 1861 మే 7వ తేదీన శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జ్మంచిన రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ఇతరులకు భిన్నంగా, రవీంద్రు బాల్యం గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కుకిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి, ప్రకఅతి సౌందర్యాన్ని చూచి ఆనందించే వారు. కథలంటే చెవి కోసు కొనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో, ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహల పడేవారు.

రవీంద్రుడు పాఠశాలలో చదవడాకి ఇష్టపడక, ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్ర లేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కఅత వ్యాకరణం నేర్చుకొనేవారు. బమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాసు, షేక్స్పియర్ రచనలు ఇష్టపడి చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతఅభాష అభిమానం పెంచుకొన్నారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు మి, ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు మి వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై, ఆంగ్ల సంస్కఅతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవారు. ఇంగ్లండులో ఉండగానే "భగ్న హఅదయం" అనే కావ్యాన్ని విశ్వకవి రచించారు.

విర్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. ఆయన రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను "గీతాంజలి" పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవు కఅంగదీసే నిరాశ నిస్పఅహలు, సకల సఅష్టి ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదన్నా సూచించే మహత్తర సందేశం గీతాంజలిలో ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో "నోబెల్ బహుమతి" లభించింది. "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది. నోబెల్ పొందిన తొలి భారతీయుడి గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించారు. ఆయన రచించిన సంధ్యాగీత కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రు ప్రశంసించారు.



రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హఅదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతి నికేతన్"గా ప్రసిద్ధి గాంచిన "విశ్వభారతి విశ్వ విద్యాలయ్ను" స్థాపించారు. అయిదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాత్ణకాలంలో నిద్ర లేచి కాలకఅత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే, దేశాభ్యుదయము భావించిన రవీంద్రుడు,

"శ్రీకేత్నా నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణాకి ఎంతో కఅషి చేశారు. మొదట"వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించిన విశ్వకవి,"తరువాత" అనే నాటకం రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన 'చిత్రాంగద నాటకం" ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకఅతి... ప్రతీక" అనే నాటకంలో ప్రపంచ్ను విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. రవీంద్రుడు "కచదేవయూ, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటర్పూజ" మొదలగు అనేక నాటకాలు రచించారు. మతాలు వేరైనా, పరస్పర స్నేహంతో కలిసి మెలిసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రు కీర్తి మరింత ఇనుమడింప జేసింది. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలు ఉన్నవారు. హిందీ మేళాలో దేశభక్తి గీతాలను పాడారు. పఅథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించారు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్ ను నిర్బంధించి నపుడు, రవీంద్రుడు తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ వహించారు. జాతీయ నిధికి విరాళాలు. వసూలు చేశారు. రవీంద్రనాథ ఠాగూర్ 1896లో – జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన "వందేమాతర్ను ఆలపించారు". రవీంద్రుడు వ్రాసిన 'జనగణమణ 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం "జనగణమన"లో దేు జాతీయ గీతంగా ప్రకటించాలు సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన'దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గేయంగా ప్రకటించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ఇరుదేశాల మధ్య యుద్ధం అర్థంలేనిది, క్రూరమైనది

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్

వాషింగ్టన్,మే6: ఉక్రెయిన్‌లో కొనసాగుతోన్న రక్తపాతానికి ముగింపు పలికేలా ప్రపంచదేశాలు ఏకం కావాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ పిలుపునిచ్చారు. ప్రపంచానికి హాని కలిగించే ఇటువంటి యుద్ధం అర్థంలేనిది, క్రూరమైనదని అన్నారు. కనీసం ఒక్కరోజైనా కాల్పుల విరమణ చేస్తే డజన్ల కొద్ది పౌరుల ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు వందల సంఖ్యలో ఉక్రెయిన్ వాసులు గాయాలపాలు కాకుండా రక్షించుకోవచ్చని ఐరాస చీఫ్ స్పష్టం చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ సందర్భంగా ఆయనతో పదాల గారడి చేయలేదని.. ఉక్రెయిన్, రష్యాతోపాటు యావత్ ప్రపంచం కోసం ఈ యుద్ధానికి ముగింపు పలకాలనే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్లు గుటెరస్ వెల్లడించారు. అంతేకాకుండా సాధ్యమైనంత త్వరగా ఆహారం, విద్యుత్ వంటి సదుపాయాలను అందుబాటులో ఉంచాలనే విషయాన్ని ఇరు దేశాల నాయకులకు సూచించానన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో ఇప్పటివరకు 6,731 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐరాస మానవ హక్కుల హైకమిషనర్ మిషెల్లీ బచాలెట్ అంచనా వేశారు. ఇటువంటి ఉద్రిక్తతల సమయంలో కనీసం ఒక్కరోజు కాల్పుల విరమణ పాటించినా నిత్యం 50 మంది ప్రాణాలు కాపాడుకోవచ్చని మిషెల్లీ స్పష్టం చేశారు. ఇదిలాఉంటే, ఉక్రెయిన్‌పై రష్యా చేస్తోన్న మారణకాండ 72వ రోజుకు చేరుకుంది. ఈ భీకర దాడుల్లో ఇప్పటివరకు రష్యా వైపు దాదాపు 24వేల మందికి పైగా సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఉక్రెయిన్ రక్షణశాఖ పేర్కొంటోంది. మరోవైపు ఉక్రెయిన్ వైపు ఏడువేల మంది పౌరులు చనిపోగా సైన్యాన్ని కూడా భారీగానే కోల్పోయినట్లు నివేదికలు వస్తున్నాయి. ఇలా వేల సంఖ్యలో ప్రాణనష్టానికి కారణమవుతోన్న రష్యా యుద్ధాన్ని తక్షణమే ఆపేందుకు ప్రపంచ దేశాలు ఏకం కావాలని ఐరాస పిలుపునిస్తోంది. కాగా ఉక్రెయిన్‌పై గడిచిన రెండు నెలలకు పైగా కొనసాగిస్తోన్న దాడులను రష్యా మరింత ఉద్ధృతం చేస్తోంది. రష్యా చేస్తోన్న భీకర దాడుల్లో వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే ధర్మపురి నారసింహుడు

## మే 7నుండి నరసింహ నవరాత్రి ఉత్సవాలు

“భూషణ వికాస శ్రీ ధర్మపుర నివాస దుష్ట సంహార నరసింహ దురితదూర” అనే మకుటంతో భక్తాగ్రేసరుడు శేషప్ప (కాకుం శేషా చలదాసు) రచించిన నరసింహ శతకంలోని పద్యాల మాధుర్యాన్ని ఆస్వాదించని తెలుగువా రుండరంటే అతిశయోక్తి కాదేమో... భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టు కొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు కేంద్ర బిందువుగా పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్నది... సుప్రసిద్ధ ప్రాచీన ధర్మపురి పుణ్యతీర్ధం. కరీంనగర్ కు 71 కిలోమీటర్ల ఉత్తరాన, జగిత్యాలకు 27 కిలోమీ టర్ల ఈశాన్యాన తెలంగాణ లోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా, దక్షిణ కాశీగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నదీ క్షేత్ర రాజం. ప్రధానంగా శివకేశవుల నిలయమై, శ్రీలక్ష్మీనరసింహ, రామలింగేశ్వర ఆలయాలు, మసీదు పక్కపక్కనే కలిగి అనాదిగా వైష్ణవ, శైవ ముస్లిం మత సామరస్యానికి ప్రతీకగా నిలచి ఉన్నదీ పుణ్యతీర్ధం. బ్రహ్మాండ, స్కంధ పురాణాలలో, మడికె సింగన పద్మ పురాణంలో, చెరి కొండ ధర్మన్న చిత్ర భారతంలో, కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో, ఏకామ్రనాధుని ప్రతాపరుద్ర చరిత్రలో, నృసింహదాసు మైరావణ చరిత్రలో, పోతనామాత్యుని నారాయణ శతకంలో, పింగళి సూరనార్యుని కళాపూర్ణో దయంలో, శేషాచలదాసు – నరహరి, నృసింహ, నృకేసరి శతకాలలో, కాకతీయానంతర శాసనాలలో, మధ్యయుగ దానపత్రాలలో ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం ప్రశంసించ బడింది.

పూర్వం ధర్మవర్మ మహారాజు ధర్మదేవత భక్తుడై, ప్రజలను ధర్మ కార్యోన్ముఖులను చేయడానికి చేసిన తపస్సు ఫలితంగా “ధర్మపురి” నామాంకిత, నృసింహుడు భక్తుల కోర్కెలు తీర్చేందుకై ఇచ్చట వెలసి యున్నాడని, పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. గౌతమ మహర్షి, తన బ్రహ్మహత్య పాతకాన్ని పోగొట్టుకునేందుకు పరమశివుని గూర్చి తపస్సు చేసి, ఆయన జటాజూటం నందు గల “గంగా దేవి”ని ధర్మపురికి రప్పించినందున “గౌతమి, గోదావరి” అని నదీ పేర్లు వచ్చినట్లు స్థల పురాణం విశద పరుస్తున్నది. శ్రీరామచంద్ర స్థాపిత రామేశ్వరాలయం, అక్కపెల్లి రాజేశ్వరాలయం, శ్రీరామాలయం, దత్తాత్రేయ, గౌతమేశ్వర, శ్రీసాయి శివ బాలాజీ , అయ్యప్ప, ప్రసన్నాంజనేయ, భక్తాంజనేయ, యమ ధర్మరాజ, సంతోషిమాత, సత్యవతీ, మహాలక్ష్మి మందిరాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. రామాయణ, భారత, భాగవతాది పురాణ ఘట్టాలు చెక్కబడిన నృసింహాల యపు కాకతీయుల శిల్పకళకు అద్దం పట్టే కళ్యాణ మంటపం, శివాలయంలోని గణేష, చండిక, సప్తమాతృకలు, నల్లశెనపు రాతిపై సమంశ పద్ధతిలో చెక్కబడిన శ్రీరామలక్ష్మణ, సీతాదేవిల విగ్రహాలు మిగుల మనోజ్ఞమై ఉన్నాయి.

ధర్మపురి క్షేత్రం మొదట జైన, బౌద్ధ యుగములందు ఆర్ష విద్య ప్రచార కేంద్రమై విదర్భ రాజ్య పోషణలో మున్యాశ్రమంగా ఉండేది. తర్వాత శాతవాహన, బాదామి చాళుక్య, రాష్ట్రకూట, కళ్యాణి చాళుక్య, కాకతీయ, రేచర్ల వెలమల మరియు నైజాం రాజుల ఏలుబడిలో అద్వితీయ వైభవాన్ని అనుభవించింది. ప్రతాప రుద్రుని కాలంలో ఢిల్లీని ఏలిన అల్లావుద్దిన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాపూర్ సైన్యం క్రీస్తు శకం 1309లో ఇందూరు (నిజామాబాద్) 2 మీదుగా కాకతీయులపై దండెత్తిన సమయంలో ఇచ్చటి నృసింహాలయం, రామేశ్వరా లయాలను ధ్వంసం చేసినట్లు చరిత్ర చెబుతున్నది. 14వ శతాబ్ది మూడవ పాదంలో నారాయణాశ్రమ స్వామి అనే సన్యాసి, నాటి రామగిరి పాలకుడైన ముప్ప భూపతి సేనాని కేశనమంత్రి సాయంతో నారాయణ పురమను మఠంను స్థాపించి, బ్రాహ్మణులకు గృహములను నిర్మింపజేసి, అన్నసత్రాన్ని నెలకొల్పారు. 1724–50 మధ్య ధర్మపురివాసులు తిరిగి నృసింహాలయాన్ని నిర్మించారు.

### క్షేత్ర ప్రాశస్త్యం

అద్వితీయ మహిమాన్వియైన ధర్మపురి క్షేత్ర మున యాత్రికుల సౌకర్యార్థం నివాస స్థానములను కట్టించువారు భగవత్కటాక్షమున ఉత్తమ భవనముల పొందగలరని, ఇచ్చటి జీర్ణ మందిరములను ఉద్ధరించువారు వైకుంఠమునందు ఉత్తమ సుఖములను అను భవించగలరని, శ్రీనృసింహుని పూజ కొరకు పూల చెట్లను పెంచువారు నందనాది వనములతో సౌఖ్యములను అను భవించ గలరని, శ్రీనృసింహు శాల్యన్నమును, దధ్యన్నమును మరియు పులిహొరను నైవేద్యమిడు వారు అన్నదాతలై భగవత్కటాక్షమునకు పాత్రు లగుదురని, నృసింహుని ప్రీతికై క్షేత్రమున బ్రాహ్మణులకు భూదానం, గోదానం మరియు హిరణ్యాది దానములనొసంగువారు ముందు జన్మమున సార్వభౌములగుదురని, క్షేత్రమున దీనాందులకు, దంపతులకు, బ్రహ్మచారులకు, పశు పక్ష్యాదులకు అన్నదాన మొనర్చినచో, నృసింహ కటాక్షమున వారి వారి పితృదేవతలు మోక్షమును పొందగలరని, శౌనకాది మహర్షు లకు నైమిషారణ్యము నందు శూత పౌరాణికులు వివరించినట్లు స్కంధ పురాణాంతర్గత ధర్మపురి క్షేత్ర మహత్యం విశదపరుస్తున్నది.

### నరసింహ అవతార ప్రత్యేకత

రామకృష్ణాది అవతారములవలె గాక, నిర్యాణములేని శాశ్వత అవతారమైన శ్రీనరసింహుని జయంతి, హిందూ పండగలలో అత్యంత ఆధ్యాత్మిక ప్రాధాన్యత నొందింది. వైశాఖ శుద్ధ చతుర్దశి పుణ్య తిథియందు ఉద్భవించిన నారసింహుని పూజలతో, ఆకాల మృత్యు భయముండదని, దుష్టగ్రహ బాధలు, పైశాచిక చేతబడుల ప్రయోగాలను తిప్పికొట్టే శక్తి నారసింహ మంత్రానికి గలదని భక్తుల, సాంప్రదాయా చరణాసక్తుల ప్రగాఢ విశ్వాసం. “ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం, నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం” మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శత్రు జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా. సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకాశాలు కాని తొడలపై, సజీవము నిర్జీవ మూకాని చేతిగోళ్ళతో, హిరణ్యకశిపుని చీల్చి భక్త జన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, అంకుశ, పాశు



, పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అవతారాలకు భిన్నం.

### నరసింహ నవరాత్రులు

కోరిన కోర్కెలు తీర్చే ధర్మపురి లక్ష్మీ సమేత నారసింహ (యోగ, ఉగ్ర) నవరాత్రి ఉత్సవాలు మే 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు సాంప్ర దాయ రీతిలో జరుగనున్నాయి. సర్వ దేవతా మూర్తులను కలిగి ‘ధర్మపురిని దర్శిస్తే యమపురి ఉండదు’ అని విఖ్యాతి నందిన ప్రాచీన చరిత్ర మరియు పౌరాణిక ప్రాధాన్యత కలిగిన ధర్మపురి క్షేత్రంలో ఏటా వైశాఖ శుక్ల షష్టి నుండి చతుర్దశి వరకు స్థానిక దైవాల నవరాత్రి ఉత్సవాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించడం అనాదిగా ఆచరణలో ఉంది. ఈ సంవత్సరం ప్రధానంగా 11న సహస్ర కలశాభిషేకం, 12న చందనోత్సవం, 13న వసంతోత్సవం, పల్లవోత్సవం, అన్న కూటోత్సవం, నిత్య ఆరాధనలతో పాటు తులసీ పూజ, సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. 14న నర సింహ జయంతి, ప్రత్యేక స్థంభోద్భవ పూజాది కాలు నిర్వహించ నున్నారు. దేవస్థానం ఏసి, ఈఓ సంకటాల శ్రీనివాస్, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, అభివృద్ధి కమిటీ, వివిధ ఆలయాల అర్చకులు, సిబ్బంది కార్యక్ర మాల ఏర్పాట్లు, నిర్వహణలలో నిమగ్నమై ఉన్నారు.

# బూస్టర్ డోస్‌ను కేంద్రం ఉచితంగా ఇవ్వాలి

### డబ్బులు తీసుకొని వ్యాక్సిన్ ఇవ్వడం సరికాదు

### కేంద్రానికి లేక రాశానని వెల్లడించిన మంత్రి హరీష్ రావు

### కోఠి మెటర్నిటీ హాస్పిటల్‌లో ఐసీయూ, లేబర్ రూం ప్రారంభం



హైదరాబాద్,మే6: దేశ, రాష్ట్ర ప్రజలకు బూస్టర్ డోస్‌ను కేంద్రం ఉచితంగా ఇవ్వాల్సిందేనని తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కోఠి మెటర్నిటీ ఆసుపత్రిలో కొత్త బ్లాక్‌ను, ఐసీయూను, లేబర్ రూంను ప్రారంభించారు. కోఠి మెటర్నిటీ హాస్పిటల్‌లో నూతన బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఐసీయూ, లేబర్ రూమ్స్, బెడ్స్‌ను వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మంత్రులు మహముద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. డబ్బులు తీసుకొని వ్యాక్సిన్ ఇవ్వడం సరికాదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బూస్టర్ డోస్‌ను ఉచితంగా ఇవ్వాలని కేంద్ర మంత్రికి స్వయంగా తానే లేఖ రాశానని హరీశ్‌రావు గుర్తు చేశారు. 18 నుంచి 59 ఏండ్ల వయసు మధ్య వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా బూస్టర్ డోస్ ఇవ్వాలన్నారు. దీనికి అనుమతి ఇవ్వాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. కానీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ విషయంలో మరోసారి కేంద్రానికి లేఖ రాసి, సంప్రదింపులు జరుపుతామన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ దేశ, రాష్ట్ర ప్రజలకు ఉచితంగా బూస్టర్ ఇవ్వాలని మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని బస్తీవాసులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శుభవార్త వినిపించారు. టీ డయాగ్నోస్టిక్స్, బస్తీ దవాఖానాలకు అనుబంధంగా హైదరాబాద్‌లో రేడియోలజీ ల్యాబ్స్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లో 10 రేడియోలజీ ల్యాబ్స్ ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. రేడియోలజీ ల్యాబ్‌ల్లో అల్ట్రా సౌండ్ పరీక్షలు, 2డీ ఎకో, ఎక్స్ రే, మెమోగ్రఫీ లాంటి పరీక్షలను బస్తీవాసులకు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. మొత్తం 12 పెట్టాలని నిర్ణయించాం.. కానీ 10 పూర్తయ్యాయి. మరో 2 ల్యాబ్‌లను పదిహేను రోజుల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. టీ డయాగ్నోస్టిక్స్, బస్తీ దవాఖానాల ద్వారా



నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో రూ. 2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్‌ను ఇవాళ ప్రారంభించుకున్నామని తెలిపారు. కోఠిలోని ఈఎన్టీ హాస్పిటల్‌లో అవసరాలకు అనుగుణంగా రూ. 35 కోట్లతో అధునాతన భవనం కట్టేందుకు శంకుస్థాపన చేశామని చెప్పారు. ఈ భవనంలో 110 పడకలు, 8 ఆపరేషన్ థియేటర్లు, అధునాతన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈఎన్టీ హాస్పిటల్‌లో రూ. 2 కోట్ల 20 లక్షలతో సిటీ స్కాన్‌ను కూడా ప్రారంభించామని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో మూడు పూటలా నాణ్యమైన ఉచిత భోజనం పెట్టేందుకు చర్యలు చేపట్టామని హరీశ్‌రావు తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. పేషెంట్స్ కు ఆస్పత్రి లోపలా భోజనం పెడుతారు. వారి అటెండెన్స్‌కు ఆస్పత్రి వెలుపల భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల నుంచి రోగులను, వారి సహాయలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. పేషెంట్స్‌తో పాటు వారి అటెండెన్స్‌కు షెల్టర్ హోమ్స్ కడుతున్నామని చెప్పారు. వెటర్నీరికి సంబంధించి.. నిలోఫర్‌లో 8 యూనిట్స్, పేట్ల బురుజులో 8 యూనిట్స్ ఉన్నాయి. కోఠిలో కేవలం 2 యూనిట్స్ ఉన్నాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. పేట్లబురుజు, నిలోఫర్ నుంచి మరికొన్ని యూనిట్లను కోఠి హాస్పిటల్‌కు తరలిస్తామన్నారు. శానిటేషన్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఒక్కో బెడ్‌కు శానిటేషన్ కోసం ప్రతి నెలకు రూ. 5 వేల నుంచి రూ. 7500లకు పెంచామన్నారు. శానిటేషన్ కోసం ప్రతి సంవత్సరం రూ. 150 కోట్ల నుంచి 200 కోట్లు ఖర్చు పెడుతున్నామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతామని చెప్పారు. డైట్ కాంట్రాక్ట్ కూడా డబుల్ చేశామన్నారు. వీటికి సంబంధించిన టెండర్ల పక్రియ కొనసాగుతోందన్నారు. రాబోయే 20 రోజుల్లో ఈ పక్రియ పూర్తవు తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జంట నగరాల ప్రజలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు ఈ ఆస్పత్రులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అతి త్వరలోనే హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కరోనా సమయంలో తాత్కాలిక ప్రతిపాదికన పని చేసిన సిబ్బందికి ఈ భర్తీలో వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయించామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# ముహూర్తం చూసి కనడం మూఢనమ్మకమా?

**మొదటిపేజీ తరువాయి..**

సమయాన నొప్పిస్తూ తానొవ్వక తప్పించుకు తిరుగుతూ కాసుల కోసం సిజేరియన్ బాటపట్టే వైద్యులు కొందరు తమకంటిన బురదను కడుక్కోవాలని చూసే క్రమంలో... పురోహితులకు ఆ బురదనంటించే యత్నం చేయడం... ఆ సాకుకు.. విజ్ఞులుగా వ్యవహరించాల్సిన రాష్ట్ర మంత్రివర్యులు వత్తాసు పలికినట్టుగా పంతుళ్ళను శంకించడం... వా క్యా డ్రామా అనేలా ఇప్పుడో చర్చ!

పుట్టుక నుంచి గిట్టేలోపు జరిగే కార్యాలన్నింటికీ.. ముహూర్తాలు సర్వసాధారణం. హైందవ ధర్మంలో ఎవరో కొందరు హేతువాదులు, నాస్తికులు మినహా.. మెజారిటీ హిందువులు ప్రతీది ముహూర్తం చూసుకునే మొదలెడ్తారు. ఇది కేవలం హిందూధర్మానికే పరిమితం కాలేదు. ఇతర మతాల్లోనూ ఉన్నదే. తిథి బాగా లేకున్నా.. వర్జమున్నా.. శుభగడియలు లేవని ముహూర్తాలే రద్దు చేయడం మనకు తెలిసిందే! అయితే అసలు ముహూర్తమనే అంశాన్నే రద్దు చేయాలంటూ ప్రముఖ రాజకీయ నాయకులు మాట్లాడటమే లేటెస్ట్ ట్రెండ్!

నిండుచూలాలికి ఓవైపు నొప్పులు వస్తుంటే.. అయితే, అవకాశముంటే సాధారణ డెలివరీ.. లేదంటే, సిజేరియన్ చేయడం వైద్యుల విచక్షణాధికారం. అయితే.. నొప్పులే రాకుండా ముహూర్తం బాగుందని పంతుళ్లు పెద్దాపరేషన్ చేయమంటారా...? లేదంటే నొప్పులు వచ్చి ఆపరేషన్ చేయకుంటే ప్రాణాలకే నష్టమని వైద్యులు చెబుతుంటే.. లేదులేదు ముహూర్తం బాలేదని అడ్డుకుంటారా...? అలా చేస్తే.. శాస్త్ర విజ్ఞానం పేరిట సనాతన ధర్మాలను, సంప్రదాయాలనూ మన్నూమశాణమంటూ ఓవైపు కొట్టిపారేస్తూనే.. తామేం చేసినా పక్కా ముహూర్తం చూసుకుని పద్ధతి ప్రకారం చేసేవారు.. ఊరుకుంటారా..?ఎవరో పురోహితుడు ఫలానా ముహూర్తానికే ఆపరేషన్ చేసైనా ప్రసవం చేయాలని చెబితే.. లేదంటే ముహూర్తం కోసం ఆపరేషన్ వాయిదా వేయాలంటే అయ్యే పనేనా..? అసలు విజ్ఞానశాస్త్రజ్ఞులుగా తమకు తాముహించుకునేవారెవరైనా ఆ మాటలు వింటారా...? వినేవాడికి వివేకం లేకుంటే చెప్పేవాడికి లోకువ అన్నట్టు.. మరంత విజ్ఞానవంతులు అవివేకులయ్యారా..? ఆ అవివేకులు పెట్టే పూలకు వివేకవంతులు కూడా తమ చెవులను చూపిస్తున్నారా...?

ఏదైనా రీజన్ చెప్పినా... అబద్ధమాడినా... అది అతికినట్టుండాలంటుంటారు. మరి పంతుళ్ల ముహూర్తాల వల్లే తాము సిజేరియన్లు చేయాల్సివస్తోందని ఆ చెప్పిన వైద్యులెవరోగానీ... రాష్ట్రంలోని అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం వహించే ఒక బాధ్యతగల్గిన అమాత్యుల మాటలు సదరు పురోహితులను బాధించేలా ఉండటం.. ఆయన్నింతకాలం ఊహించుకున్న స్థాయిని ఆయనే తగ్గించుకునే స్వయంకృతపరాధమే!

నమ్మకాలు... అపనమ్మకాలు... మూఢనమ్మకాలు... ఇలా రకరకాలు. నమ్మాలా, వద్దా... ఆస్తికులా, నాస్తికులా, హేతువాదులా అన్నది కాదిక్కడ చర్చ! పురిటి నొప్పులతో బాధపడుతూ వైద్యుడి దగ్గరకు ఓ కుటుంబం వచ్చిందంటే... ఆ ఆసుపత్రిలో ఎంటరయ్యాక వైద్యుడే అన్నీ! బతికించినా, చంపినా, బిల్లులు బాదినా, కరుణ చూపినా... అంతా వారి దయే!! మరి అలాంటి ఏ అంశంలోనూ ఇతరులు ఆసుపత్రులనూ, అక్కడి సిబ్బందినీ, వైద్యులనూ నియంత్రించలేనప్పుడు... తమవద్దకు తమ బిడ్డను కాపాడమంటూ పురిటినొప్పులతో తీసుకొస్తే... అక్కడ మాత్రం అయ్యగారు ముహూర్తం పెట్టందే వైద్యుడు కాన్పు చేయడా...? సాకులకూ ఓ పరిధుంటుంది. కానీ పరిధి దాటిన సాకులను సైతం అమాత్యులు గుర్తించకుండా అర్జంట్ గా కలెక్టర్ తో మీటింగ్ పెట్టించేసి... ఓ వర్గాన్ని టార్గెట్ చేసే కార్యక్రమం ఎంతవరకు విజ్ఞత..? ఏదైనా ఒక అంశంలో ఎవరైనా ఇతరులపై ఆరోపణలు చేస్తే.. వాటికి ఆధారాలున్నాయా అని పదే పదే మీడియా ముందుకొచ్చే రాజకీయ ప్రముఖులు.. కనీసం టార్గెట్ చేస్తున్న వర్గం వారి అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా.. నోటికెంతొస్తే అంతన్నట్టు అధికారముందని ఆదేశాలివ్వడం ఎంతవరకు స్థితప్రజ్ఞతో కూడా ఏలికలకే ఎరుకాలె!

ఇప్పుడా పంతుళ్లే ఇక నుంచి ప్రసూతి ఆపరేషన్ల కోసం మంచి తిథి, మహూర్తాలు చూడబడవు... ప్రజలంతా సహకరించగలరు అని ఓ బోర్డ్ పెట్టేసే స్థితికి తెచ్చారు. సరే, బానే ఉందనుకుందాం. ఇకపై సిజేరియన్లు జరుగవేమో... సదరు వైద్యులు అమాత్యులకు సెలవిచ్చినట్టు.. జ్యోతిష్కులు, పురోహితులు, పంతుళ్లు.. వాళ్లెలా పిల్చుకుంటే అలా.. వారే కారణమైతే... రాబోయే రోజుల్లో సిజేరియన్లు లేని సాధారణ ప్రసవాలతో ఈ తెలంగాణా వర్ధిల్లాలని ఆశిద్దాం! వైద్యులు చెప్పినవి సాకులు కావని... సదరు డాక్టర్ల మాట నమ్మి... ఓ వర్గానికి ఏకంగా ఉన్నతాధికారులతో ఆదేశాలిప్పించి ముహూర్తాలు చూడమని బోర్డ్స్ ఏర్పాటు చేయించిన అమాత్యుల మాటలూ నిజమేననీ భవిష్యత్ భారతమంతా చూడాలనీ అంతకుమించి కోరుకుందాం!!

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి

హైదరాబాద్,మే6: అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేఖ రాశారు. వరి ధాన్యం కొనుగోలుకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అకాల వర్షంతో రైతులు నష్టపోయారని అన్నారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం మేరకు ధాన్యం కొనుగోలుకు కేంద్రం సిద్ధమని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, రాజకీయ ప్రయోజనాలే తప్ప తెలంగాణ రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదన్నారు. కనీసం రైతులకు గన్నీ సంచులను కూడా సమకూర్చడం లేదని లేఖలో మండిపడ్డారు. ఐకేపీ కేంద్రాలను సకాలంలో ప్రారంభించని ప్రభుత్వం వైఫల్యం వల్లే ఇవాళ రైతులు తీవ్రంగా నష్టపోయారని లేఖలో బండి సంజయ్ పేర్కొన్నారు. అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయించి, 20 రోజులు గడుస్తున్నా కేవలం 2500 కేంద్రాలను మాత్రమే ప్రారంభించారని చెప్పారు. ఇప్పటి వరకు కనీసం 10 శాతం ధాన్యం కొనుగోలు కూడా జరగలేదన్నారు. ఐకేపీ కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకే దళారులకు పంటను అమ్ముకుని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు చేయలేదని, ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నష్టపోయిన రైతుల గురించి ఆలోచించాల్సిన ఆర్థికశాఖ మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి, ఇతర మంత్రులు ఎఫ్ సీ ఐ తనిఖీలపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎఫ్ సీ ఐ తనిఖీలు జరిగితే మంత్రికి వచ్చిన సమస్య ఏంటని ప్రశ్నించారు. కమిషన్ల బాగోతం బయటపడుతుందని భయమా..? అని ప్రశ్నించారు.

# టిడిపి సీనియర్ నేత, మాజీమంత్రి బొజ్జల మృతి

### అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస

#### బొజ్జల మృతికి సిఎం కెసిఆర్, చంద్రబాబుల సంతాపం

హైదరాబాద్,మే6: తెలుగుదేశం పార్టీ మరో సీనియర్ నేతను కోల్పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన మాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంలో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.



గోపాలకృష్ణారెడ్డి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మాజీ సీఎం చంద్రబాబు కాబినెట్‌లో ఆయన అటవీశాఖ మంత్రిగా పనిచేశారు. అలిపిరి ఘటనలో చంద్రబాబుతో పాటు బొజ్జల కూడా గాయపడి ప్రానాలతో బయటపడ్డారు. బొజ్జల మృతిపై తెలంగాణ సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తనకు అత్యంత ఆత్మీయుడిని కోల్పోయానని అన్నారు. బొజ్జల మృతికి టిడిపి అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల బొజ్జల పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన నివాసంలోనే చంద్రబాబు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపించారు. టీడీపీ పేరు మీద రూపొందించిన కేక్‌ను బొజ్జలకు చంద్రబాబు స్వయంగా తినిపించారు. కొద్దిసేపు ఆయనతో మాట్లాడారు. తీవ్ర అనారోగ్యం తో మూడు నెలలపాటు ఆస్పత్రిలో ఉన్న బొజ్జల ఇటీవలే కొంత కోలుకొని ఇంటికి తిరిగి వచ్చారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో తిరిగి ఆయనను కుటుంబసభ్యులు అపోలో ఆసుపత్రిలో చికిత్స అందించారు. హైదరాబాద్‌లోని నివాసంలో అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ను కుటుంబ సభ్యులు హుటాహుటిన అపోలో ఆస్పత్రికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో ఆయన తుది శ్వాస విడిచారు. చిత్తూరు జిల్లా ఉరందూరులో 1949, ఏప్రిల్ 15న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జన్మించారు. ఆయన తండ్రి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే గంగా సుబ్బరామిరెడ్డి వారసుడిగా 1989లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం తరఫున పోటీ చేసి 1989–1994, 1994–1999, 1999–2004, 2009–2014, 2014–2019 సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా గెలిచి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రజలకు సేవ అందించారు. 1999–2004లో ఐటీ, ఆర్అండ్‌బీ మంత్రిగా, 2014లో అటవీ శాఖ మంత్రిగా బొజ్జల పనిచేశారు. అయితే బొజ్జల ఆకస్మికంగా మృతి చెందడంతో టీడీపీ నేతలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

# జూన్ నుంచి ఇంగ్లీస్ మీడియం

రంగారెడ్డి,మే6: మన ఊరు– మన బడిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలలో జూన్ నుంచి ఇంగ్లీస్ మీడియాన్ని ప్రవేశపెడుతున్నామని ఆమె అన్నారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆమె పార్టీ నాయకులకు సూచించారు. ఐశుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఎంపీపీ చాంబర్‌లో మన ఊరు– మనబడిపై సమీక్ష సమావేశాన్ని జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా మహేశ్వరంలోని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.4 కోట్ల 70 లక్షలు మంజూరు అయ్యాయని ఆమె తెలిపారు. ఈ నిధులను పాఠశాలల మరమ్మతులు, వంట రూములు, టాయిలెట్స్, గ్రీనరీ, మంచినీరు ఏర్పాటు చేసేందుకు వినియోగిస్తామన్నారు. గ్రామాలలో ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా నాయకులు కృషి చేయాలని మంత్రి సూచించారు.



## సాధన పౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**ఇబ్రహీంపట్నం మే 06 (ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ గ్రామంలో సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం సంస్థ కో-ఆర్డినేటర్ నవ కాంత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.... శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రాన్ని అందించినట్లు తెలిపారు. అవసరమైన వారికి 50 శాతం సబ్సిడీతో కుట్టుమిషన్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. అవసరమున్న వారికి బ్యాంకు రుణాలు కూడా ఇప్పిస్తామని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ఎండి. ఫరీద్, శీలం లలిత, సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం, ఉప సర్పంచ్ మంగిలిపల్లి లక్ష్మణ్, వార్డ్ నెంబర్ చెక్కిళ్ల దశ గౌడ్, మరియు సాధన ఫౌండేషన్ మండల సూపర్వైజర్ బెజ్జారపు పూజ, మరియు మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు

**కొడిమ్యాల మే 06 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామం లోవిద్యుత్ భద్రత మరియు పొదుపు ఎలా చేయాలో అలాగే కెపాసిటర్ లను బిగించి మోటార్ లను కాపాడుకొమ్మని రైతులకు వివరించిన విద్యుత్ అధికారులు ఏడీ, ఏఈ,



ఎల్ఎం ఈ కార్యక్రమం లో రైతులతో పాటు కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మెనేని రాజనర్సింగ రావు, డైరెక్టర్ సాగర్ రావు, తెరాస నాయకులు అంబటి తిరుమలేష్, నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



కొడిమ్యాల దొంగలమర్రి చెక్ పోస్ట్ వద్ద హెూటల్ ఢ కిరాణం ప్రారంభించిన కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మెనేని రాజానర్సింగ రావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణ రావు, పాల్గొన్న తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, తెరాస యూత్ జిల్లా నాయకులు గాజుల నరేష్ గౌడ్, తెరాస నాయకులు అంబటి తిరుమలేష్, హెూటల్ నిర్వాహకులు ప్రసాద్



కాంగ్రెసు పార్టీ వరంగల్ రైతుల సంఘర్షణ సభకి
ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్క శ్రీను నాయకత్వంలో బయల్దేరిన ఎల్లంల గ్రామ కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు.

మహాజన సోషలిస్టు పార్టీ జనగామ జిల్లా ఇంచార్జిగా ఇనుముల నర్సయ్యకు బాధ్యతలు అప్పగిస్తున్న మంద కృష్ణ మాదిగ.



ఎంఎస్‌యూఐ జాతీయ అధ్యక్షులు నీరజ్ కుందన్‌కు శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ఘనస్వాగతం పలికిన మల్యాల మండల ఎంఎస్‌యూఐ అధ్యక్షులు సంత నిరంజన్ రెడ్డి.



## బస్వాపూర్ గ్రామంలో సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం

**కోహెడ మే 06 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా కోహెడ మండల్ బస్వాపూర్ గ్రామంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ సిద్దిపేట్ ఆధ్వర్యంలో జూడో ప్రారంభోత్సవం విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య, కోహెడ మండలం ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, డివైఎస్ఓ నాగేంద్ర, మాజీ ఉప సర్పంచ్ మంకాల అంజయ్య, మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్, ఎం.ఎస్.వై.డి.సి. (నేషనల్ స్పోర్ట్స్ యూత్




డెవలప్మెంట్ కౌన్సిల్ ) మంకాల నవీన్, బస్వాపూర్ గ్రామ సెక్రెటరీ నిహారిక, వార్డ్ మెంబర్ బండి సంపత్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి ఇక్బాల్, సిద్దిపేట్ జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రావణ పెల్లి అజయ్ కుమార్, జూడో కోచ్ చామంతుల భరత్. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య జూడో సమ్మర్ క్యాంప్ గురించి 15,000 రూపాయలు, కోహెడ మండల ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ జూడో సమ్మర్ క్యాంప్ గురించి 15,000 రూపాయలు మరియు మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్ 5,000 వేల రూపాయలు. జూడో వేసవికాలం శిక్షణ కోసం క్రీడా దుస్తులకు మరియు సామాగ్రి సహకరించారు. తరువాత గ్రామ సర్పంచ్ సత్తయ్య, కోహెడ మండల్ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ , డి వై ఎస్ ఓ.మాజీ ఉప సర్పంచ్ మంకాల అంజయ్య. మాజీ ఎంపిటిసి కొక్కుల రమేష్ మాట్లాడుతూ.... పిల్లలు, యువత క్యాంప్ కోచింగ్ ని సద్వినియోగించు కోవాలని, వ్యాయామం చేయడం, స్పోర్ట్స్ ఆడటం వల్ల మానసికొల్లాసంగా, ఉత్తేజంగా ఉంటారన్నారు. మీరు చిన్నప్పుడే ఇష్టమైన స్పోర్ట్స్ ని ఎన్నుకొని కష్టపడితేనే జాతీయ స్థాయిలో రానిస్తారన్నారు. అనంతరం చామంతుల భరత్ కి మరియు ప్రజాప్రతినిధులకు శాలువా తో ఘనంగా సన్మానించారు.

## వైభవంగా శంకర జయంతి వేడుకలు

**ధర్మపురి మే 06 (ప్రజామంటలు):** ధర్మపురిలో ఆది శంకర భగవత్పాదుల జయంతి ఉత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. శ్రీశారదామాత, శంకరాచార్య మందిరంలో ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. దేవ



స్థానం ఆస్థాన వేదపండితులు ముత్యాల శర్మ, బొజ్జ రాజగోపాలశర్మ, అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మలచే ఉదయం కలశ, గణపతి పూజ, చతుష్షష్టి పూజ, సహస్ర నామార్చన, పంచోపనిషత్ యుక్త మహన్యాస పూర్వక రుద్రాభిషేక, చతుర్వేద పారాయణాలు, శంకర విజయ పారాయణాది ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక అర్చనలు, పూజలనొనరించారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో, అభివృద్ధి కమిటీ చైర్మెన్ రామయ్య, సభ్యులు, దేవస్థానం సూప రింటెండెంట్ కిరణ్ పర్యవేక్షణలో సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**ధర్మపురిలో నగర సంకీర్తనం:**
మసకబారి పోతున్న హైందవ ధర్మాన్ని పునరుజ్జీవింప చేసి, వేదాలలో, ఉపని షత్తులలో, భగవద్గీతలో ఉన్నవాటి ఉటంకించి, అద్వైత మతాన్ని స్థాపించిన ఆది శంకరుల జీవితం అందరికీ ఆదర్శ మని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, శ్రీ గాయత్రీ బ్రాహ్మణ నిత్యాన్న సత్ర కార్యదర్శి కొరిడె దత్తాత్రి శర్మ ఉద్ఘాటించారు. శుక్రవారం ధర్మపురి క్షేత్రంలో బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో శంకర భగవత్పాదుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రి శర్మ ప్రవచిస్తూ, భారతావనిలో నాలువైపులా తూర్పున జగన్నాథంలో గోవర్ధన మఠం, పడమట ద్వారకలో శారదామఠం, ఉత్తరాన కేదారంలో జ్యోతిర్మఠం, దక్షిణాన శృంగేరీలో శృంగగిరి మఠం నాలుగు మఠాలను స్థాపించారని వివరించారు. 30ఏళ్ళలోనే డెబ్బైరెండు మతాల వారిని జయించారని, శతాధిక గ్రంథా లను రాసారని, బ్రహ్మచర్యం నుండే సన్యాసాశ్రమం స్వీకరించి, సన్యాసిగానే తల్లికి అంత్య క్రియలు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శంకర జయంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షులు రాం కిషన్ శర్మ, మధు సాంబయ్య ఘనాపాటి, ప్రసాద్ శర్మ, కొరిడే శంకరశర్మ, నరహరి, గుండయ్య, దత్తాత్రి, రాజేశ్, కిష్టయ్య, సత్యనారాయణ, మధు శంకర్, బాలకృష్ణ, నరేందర్, రాం కిషన్, నాగేశ్వర్, శ్రీనివాస్, రవీందర్, కృష్ణ మూర్తి, రఘునాథ్, వెంకట రమణ, ఇందారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ అనుమతి లేకుండానే
## కళాశాల భవనం ఏర్పాటు

- మామూళ్ల మత్తులో జిల్లా విద్యాధికారులు
- విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న వైనం
- ఒకే కళాశాల పేరుతో రెండు భవనాలు... ఉంటాయా..?
- విద్యార్థులు హాల్ టికెట్లు, సర్టిఫికెట్ లకు అడ్డా ఎక్కడ..?
- కళాశాల గుర్తింపు వెంటనే రద్దు చేయాలి
- గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్

**హుస్నాబాద్ మే 06 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో వికాస్ ఒకేషనల్ కళాశాల ఒకే బ్యానర్ తో రెండు భవనాలు ఏర్పాటు చేసుకోవడంలో విద్యార్థులు హాల్ టికెట్ లకు, సర్టిఫికెట్లు తీసుకోవాలంటే సతమతమవుతున్నారు అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనం షిఫ్టింగ్ ప్రభుత్వ అనుమతి పొందకుండానే యాజమాన్యం ఇష్టాను సారంగా సొంత నిర్ణయం తీసుకొని వారి రీతిలో భవనాలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అసలే పరీక్షలు జరుగుతున్న వేళలో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న వైనం. దీనికి తోడు జిల్లా విద్య ఉన్నత అధికారి డిఈఓ చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ఈ కళాశాల యాజమాన్యం, అంతేకాకుండా అధికారులు పట్టించుకోకపోవడం ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ఇది వరకు నాగారం రోడ్డు వైపున కళాశాల భవనం ఉంది.కానీ కేవలం మూడు రోజుల ముందే మల్లె చెట్టు ప్రాంగణంలో కళాశాల పేరు, కళాశాల ఫ్లెక్సీ వేసి భవనం మారిందని



వేయడం ఎంత విడ్డూరం.. ఇది జిల్లా అధికారుల అండదండలతో మామూళ్ల మత్తులో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారు. ఆడపిల్లలకు టాయిలెట్ కరువు. నిబంధనలకు వ్యతిరేకంగా భవనం ఏర్పాటు, ఇప్పటికైనా స్పందించి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ జి. రవి

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** జిల్లాలో ఇంటర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి.రవి తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ శుక్రవారం జగిత్యాల లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మరియు శాంతి ఒకేషనల్ కాలేజీల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించారు. మే 6, 2022 నుంచి మే 24,2022 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకోసం 30 పరీక్ష కేంద్రాలు సన్నద్ధం చేశామని, ఈ రోజు ఇంటర్ మొదటి సం.కు గాను 8917 విద్యార్థులకు గాను 8473 మంది హాజరైనరని తెలిపారు. కరోనా కారణంగా గత 2 సంవత్సరాలుగా పరీక్షలు నిర్వహించ లేదని, ప్రస్తుత సంవత్సరం విద్యార్థులకు అవసరమైన సమయం అందించి, కేవలం 70% సిలబస్ తో ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు 50% ఆప్షన్ ఉండే విధంగా ప్రభుత్వం ప్రశ్నపత్రం తయారు చేయబడినదని, ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. ఇంటర్ పరీక్షల



నిర్వహణలో ప్రశ్న పత్రం లీకెజి, మాస్ కాపీ జరగకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తరగతి లోకి త్రాగు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్.డి.ఓ. మాధురి, ఇంటర్ నోడల్ అధికారి నారాయణ, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పై ఫౌండేషన్ వ్యాన్ అద్దాలు ధ్వంసం

**సికింద్రాబాద్ మే 06 (ప్రజామంటలు):** పద్మారావునగర్ కు చెందిన స్పై ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన వ్యాన్ అద్దాలను గురువారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు బాధితులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం...శుక్రవారం ఉదయం స్థానికులు చూసేసరికి పద్మారావునగర్ లోని ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో నిలిపి ఉంచిన వ్యాన్ అద్దాలు పగిలి ఉండటం కనిపించదన్నారు. వెంటనే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమీపంలోని కేవీకే వైన్స్ లో మద్యం కొనుగోలు చేస్తున్న మందుబాబులు ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్లపక్కన కూర్చుండి మద్యం సేవిస్తుండటం సాధారణంగా మారింది. దాంతో ఇక్కడి ప్రాంతంలోని స్థానికులకు వీరివలన చాలా న్యూసెన్స్ కలుగుతోందని వారు వాపోతున్నారు. మందుబాబుల ఆగడాలను అరికట్టడానికి పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సీసీ కెమెరాల అధారంగా నిందితులను పట్టుకొని శిక్షించాలని అంతా కోరుతున్నారు. ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన వ్యాన్ ను ధ్వంసం చేయడం విచారకరమని స్థానికులు పేర్కొన్నారు. స్థానికంగా మందు విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.





మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డా. కొండా దేవయ్యను సికింద్రాబాదులోని ఇంపీరియల్ గార్డెన్ లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొత్తపల్లి మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గోదల రంజిత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కో కన్వీనర్ చల్లా హరిశంకర్



జనగామ జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్యను కలిసి నూతన గ్రంధాలయం భవనం నిర్మాణం కోసం ప్రస్తుతం ఉన్న స్థలమే కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఎడవెల్లి క్రిష్టా రెడ్డి, సంస్థ కార్యదర్శి యం. సుధీర్.

## ఈ నెలాఖరిలోగా పాఠశాల పనులు పూర్తి చేయాలి

**జనగామ మే 06 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలోని పనులు త్వరగా పూర్తి చేయాలని జనగామ జిల్లా



పరిషత్ సీఈఓ విజయలక్ష్మి ఆదేశించారు. పాఠశాలకు విచ్చేసి బడ్జెట్ అంచనాలను పునఃసమిక్ష చేసి ఇప్పటికే గుర్తించబడిన త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్స్, లైట్స్, కాంపౌండ్ వాల్, రిపేర్లు వంటి ఇతర మౌలిక సదుపాయాలను ఈనెలాఖరులోగా పూర్తి చేసి బడిని అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సర్పంచ్, విద్యాకమిటి చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సంపత్, సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య, హెడ్ మాస్టర్ దూడల రమేష్,ఎఈ పి.శ్రీశైలం, కీర్తి వెంకటేష్, రాంనర్సయ్య, అంగనివాడి టీచర్ సిహెచ్. జగదాంబ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన రైతు సంఘర్షణ సభకు గొల్లపల్లి నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్లు రేవెల్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, సరసాని రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ లంబ ధనవ్వ లక్ష్మణ్, పురంశెట్టి పద్మ వెంకటేశం, నాయకులు ఓరగంటి తిరుపతి నేరేళ్ళ మహేష్, విక్రమ్ , రైతులు

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి

**మల్లాపూర్ మే 06 (ప్రజామంటలు):** మొగిలిపేట్ గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి బక్కన్న 60 సంవత్సరాల వయసు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.... ఎర్రంశెట్టి బక్కన అతని చెరుకు తోటలో నీళ్ళు పెట్టడానికి అని నిన్న ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోవడంతో అతని ఇద్దరు కొడుకులు, గ్రామస్తులు చెరుకు తోటలో వెతకగా రాత్రి 10 గంటల సమయంలో అతని చెరుకు తోటలోని బోయ (కాలువ)లో పడి చనిపోయాడు. చెరుకు



తోట ఒడ్డు పై నుంచి జారి కింద ఉన్న బోయలో పడి దెబ్బ తగిలి ఊపిరాడక చనిపోయి ఉంటాడని అని అతని పెద్దకొడుకు ఎర్రంశెట్టి గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది అని ఎస్ఐ నవీన్ తెలిపారు.

## వరంగల్ వెళ్ళే వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** వరంగల్ లో జరిగే రైతు సంఘర్షణ సభకు జగిత్యాల జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి బయలు దేరిన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఉమ్మడి పాలన కన్నా మెరుగైన పాలన అందుతుందని భావించినం. రాష్ట్రంలో అన్ని వర్గాలా ప్రజలు నిరాశ నిస్పృహలతో నిండి పోయారు. రైతులకు భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో తల పెట్టిన రైతు సంఘర్షణ సభకు ఇంత పెద్ద ఎత్తున స్పందన రావడం హర్షనీయం. ఏనాడైన రైతంగంతో పాటు, నిరుపేదలకి అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఏక మొత్తంగా రుణమాఫీ, దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుకు 5 వేల ప్రోత్సాహం, ఉచిత విద్యుత్ అమలు చేసి, పెండింగ్ విద్యుత్ బకాయిలు ఎత్తి వేస్తు, కేసులు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దన్నారు.



## రాహుల్ గాంధీ సభకు తరలివెళ్లిన రుద్రంగి కాంగ్రెస్ నాయకులు

**రుద్రంగి మే 06 (ప్రజామంటలు):** వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన రైతు సంఘర్షణ సభకు రుద్రంగి మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. సభకు వెళ్ళేముందు డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి మాట్లాడుతూ.... రైతుల పక్షాన నిలబడి పోరాటం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , అధికారం లో ఉన్నపుడు రైతుల క్షేమాన్ని ఏ రోజు విస్మరించలేదు అని తెలిపారు. రైతులకు ఒక భరోసా ఇచ్చేందుకు పార్టీ అధినేత రాహుల్ గాంధీ వస్తున్నారని సభ లోనే రైతులకు సంబంధించి కీలక ప్రకటన చేస్తారని తెలిపారు. రైతే రాజు అని నమ్మిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతును రాజు చేయడమే పార్టీ లక్ష్యం అని అన్నారు. సభకు తరలిన నాయకుల్లో మ%శీ%డల శాఖ అధ్యక్షులు బైరి గంగమల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, తర్రె మనోహర్, తర్రె లింగం, సిరికొండ రవి, అభిలాష్, మైపాల్, పుదరి మైపాల్, గడ్డం జనార్ధన్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

### బ్రాహ్మణ సంఘము ఆధ్వర్యంలో జగద్గురు శ్రీ శ్రీ శ్రీ ఆదిశంకరాచార్య, శ్రీ శ్రీ శ్రీ రామానూజాచార్య జయంతి

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** పట్టణములోని బ్రాహ్మణ వీధి శ్రీ రామ మందిరంలో జగద్గురువుల జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వ



హించారు. గురువుల చిత్ర పటాలకు అభిషేకం నిర్వహించారు. సామూహికంగా గురు స్తోత్రం లు పాటించారు. విచ్చేసిన భక్తులకు తీర్థం ప్రసాదంతో పాటు ఆశీర్వచనం చేశారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

### వరంగల్ సభకు వెళ్ళిన సనత్ నగర్ కాంగ్రెస్ శ్రేణులు

**సికింద్రాబాద్ మే 06 (ప్రజామంటలు):** వరంగల్ రైతు సంఘర్షణ సభ కు సనత్ నగర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఉదయం తరలివెళ్ళారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హాజరయ్యే ఈ బహిరంగ సభకు కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా వరంగల్ కు తరలి వెళ్ళినట్లు మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి తెలిపారు. మర్రి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ సభకు వెళ్ళిన వారిలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మర్రి పురురవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు పి.నరేందర్, మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్, సి. నర్సింగ్ రావు, నాయకలు ఆయుబ్ ఖాన్,




అంబాల ఈశ్వర్బాబు, గుంటి సత్యనారాయణ, వసంత్, నర్సింగ్ రావు, వంశీ, సత్యనారాయణ, అడ్డు, వెంకటరాజ్, చంద్రపాల్ తదితరులున్నారు.

## నిరంతర కృషితోనే లక్ష్యసాధన

**- జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి**

**ధర్మపురి మే 06 (ప్రజామంటలు):** నిరంతర కృషితోనే యువకులు తమ లక్ష్యాలను సాధించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎల్ఎం కొప్పుల చారిటెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువకులు దూరప్రాంత పట్టణాలకు శిక్షణకోసం



వెళ్లకుండా, మంత్రి కొప్పుల ఈశ్వర్, ట్రస్ట్ చైర్మన్ స్నేహలత బాగా ఆలోచించి ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలో శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. యువకులు సైతం ఈ శిక్షణ సంపూర్ణంగా అవగాహన చేసుకొని వినియోగించు కోవాలన్నారు. ప్రతి ఒక్కరికి అనేక సమస్యలు ఉంటాయని వాటిని అధిగమించి లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. విద్యాశాఖ పక్షాన పూర్తి సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భూమయ్య, తెరాస. నేతలు చిలువేరు శ్యామ్, ఆవునూరి శ్రీకాంత్, సిఆర్ పి సత్యనారాయణ, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

### కారు యజమాని ఇంటి ముందు బైఠాయించి

## ఆందోళన చేపట్టిన మృతుని కుటుంబ సభ్యులు

**హుస్నాబాద్ మే 06 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని సబ్ స్టేషన్ వద్ద నిన్నటి రోజు గురువారం రాత్రి కారు అదుపుతప్పి స్కూటీని ఢీకొన్న ఘటనలో స్కూటీపై వెళుతున్న



యువకుడు నవీన్ కు తీవ్రగాయాలు కాగా, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటకు చెందిన యువకుడు ఎన్నం నవీన్, తన స్నేహితునితో కలిసి హుస్నాబాద్ నుండి తన స్వగ్రామానికి స్కూటి పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చేతికి అందివచ్చిన యువకుడు నవీన్ మృతికి అజాగ్రత్తగా కారు నడిపిన కారు డ్రైవరే కారణమంటూ యువకుడి మృతదేహంతో హుస్నాబాద్ లోని ఆరేపల్లెలో కారు యజమాని ఇంటి ఎదుట కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున బైఠాయించి ఆందోళన చేపట్టారు. యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ కు వెళ్తే తమను ఎవరు పట్టించుకోవడం లేదని, అందుకే మృతదేహంతో కారు యజమాని ఇంటి ఎదుట బైఠాయించామని విలేకరులకు తల్లిదండ్రులు తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు మృతదేహంతో ఇక్కడే కూర్చుంటామని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య మూడు రోజుల క్రితం జన్మించిన కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు పలువురిని కంట తడి పెట్టించాయి.

### భార్య చనిపోతుందనే భయంతో భర్త ఆత్మహత్య

## గాంధీ ఆసుపత్రి భవనంపై నుంచి దూకి వ్యక్తి దుర్మరణం

**సికింద్రాబాద్ మే 06 ( ప్రజామంటలు):** ఒక వైపు భార్య ఆరోగ్యం బాగాలేదు... పక్క వార్డులో రోగులు చనిపోతున్న వారిని చూసి చలించిపోయిన భర్త... తన భార్య చనిపోతుందోనన్న భయంతో



గాంధీ ఆస్పత్రి భవనం పై నుంచి దూకి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. చిలకలగూడ పోలీసుల కథనం ప్రకారం... కామారెడ్డి జిల్లా కనకల్ గ్రామానికి చెందిన కొమురయ్య (55) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య సత్తెమ్మ, ఒకతే కూతురు వెంకటలక్ష్మి.. భార్య సత్తెమ్మకు కడుపులో పేగులకు ఫంగస్ రావడంతో వైద్య పరీక్షల నిమిత్తం భార్యను ఏప్రిల్ 29న గాంధీ ఆస్పత్రిలో చేర్పించాడు. గాంధీ వైద్యులు పరీక్షలు చేసి అదే రోజు సత్తెమ్మ శస్త్ర చికిత్స చేసి ఆరవ అంతస్థులో వార్డులో అడ్మిట్ చేశారు. సత్తెమ్మ దగ్గర భర్త, కూతురు వెంకటలక్ష్మిలు సహాయకులుగా ఉన్నారు. శుక్రవారం ఉదయం ఐదు గంటలకు కొమురయ్య కనిపించకపోవడం తో కూతురు తండ్రి కోసం గాలించగా ఫలితం లేకపోయింది. ఉదయం ఏడు గంటల సమయంలో ఎవరో గాంధీ భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడన్న సమాచారం కూతురు తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకుంది. తండ్రి కొమురయ్య 6వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకొని గాంధీ మెయిన్ బిల్డింగ్ పోర్టికో పై స్లాబ్ పై పడి ఉన్న కొమురయ్య రక్తపు మడుగులో కనిపించాడు. ఈ సమాచారం తెలుసుకున్న చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఎస్సై ఏరియా సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఓ వైపు తల్లి తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మరో వైపు తండ్రి ఆత్మహత్య చేసుకోవడంతో కూతురు వెంకటలక్ష్మీ రోధించడం అందరిని కలిచివేసింది.

## నాగరాజు హంతకులను కఠినంగా శిక్షించాలి

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** మతోన్మాదుల గుండాల చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు నాగరాజు హంతకులను కఠినంగా శిక్షించాలని బిజెపి ఎస్సి మోర్చా జగిత్యాల జిల్లా



అధ్యక్షులు అలగుర్తి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం నాగరాజు మరణంపై స్థానిక తహసిల్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం ఎంఐఎం దోస్తిలో ఎక్కడో ఒక చోట ప్రతి రోజు దళితులపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాగరాజు దళితుడు ఐనందుకే హత్యకు గురయ్యాడని ఇంతటి పాశవిక హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నాగరాజు హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయల తక్షణ సహాయాన్ని అందించాలన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇంటితోపాటు అతని కుటుంభంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నక్క జీవన్, ప్రధాన కార్యదర్శి సుద్దాల విజయ్, కోశాధికారి కంటే జెశ్వంత్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, గంగన్న, జగిత్యాల రూరల్ మండల దళిత మోర్చా అధ్యక్షులు తరల మహేష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీర బత్తిని అనిల్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, సీనియర్ నాయకులు లింగంపేట శ్రీను, మెరుగు ఉమేష్, కూర్మ రమేష్, దళిత మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిమార్గమే సులువైనది

**శ్రీ యెడతోరె పీఠాధీశ్వరులు శంకర భారతీ స్వామి**

**కరీంనగర్ మే 06 (ప్రజామంటలు):** ఆత్మజ్ఞాన సాధనలకన్నా భగవంతుడిని చూసేందుకు భక్తిమార్గమే సులువైనదని శ్రీ యెడతోరె పీఠాధీశ్వరులు శంకర భారతీ స్వామి అన్నారు. కరీంనగర్ మండలం



నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయ ప్రాంగణంలో నిర్మించిన ఆది శంకరాచార్యుల ఆలయంలో శంకర జయంతి సందర్భంగా విశేష పూజలు, శతరుద్రం కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. అనంతరం జరిగిన సభాకార్యక్రమంలో ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు భగవంతుడు ఎవరో కాదని, ఎక్కడో లేడని తనలోనే ఉన్న ఆత్మ స్వరూపుడన్నారు. కుటిలత్వం ఉన్న మనిషికి అధ్యాత్మికతనిచ్చే జ్ఞానసాధనలు ఫలితమివ్వవన్నారు. మాటల కంటే మౌనం గొప్పదన్నారు. మన సంస్కృతిలో గురువు స్థానం విశిష్టమైనదన్నారు, మనిషికి జ్ఞానాన్ని, సంస్కారాన్ని, సేవాసక్తిని, మానవతా ధర్మాన్ని ప్రబోధించిన రుషులు మన గురు వ్యవస్థకు మూలమన్నారు. వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ, కరీంనగర్ అదనపు కలెక్టర్ జివి శ్యాంప్రసాద్ లాల్, రూరల్ ఏసిపి విజయసారథి, మున్సిపాల్ కార్పోరేటర్లు కొలగాని శ్రీనివాస్, పిట్టల వినోద శ్రీనివాస్, వంగళ శ్రీదేవి, బండ సుమ, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు అర్ష మల్లేశం, ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణచారి, ముక్క ప్రభాకర్, శివరాంలతోపాటు సువాసినీలు భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి భరోసా

**చిగురుమామిడి మే 06 (ప్రజామంటలు):** మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన ఎన్నం నవీన్, వడ్డేపల్లి శంకర్‌ల కుటుంబాలను శుక్రవారం టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీని



వాస్ రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య లు పరామర్శించారు. గురువారం హుస్నాబాద్ నుండి నవాబుపేట గ్రామానికి వచ్చే క్రమంలో హుస్నాబాద్ సబ్ స్టేషన్ వద్ద నవీన్ లు వచ్చే క్రమంలో కారు డీకొని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎన్నం నవీన్ మరణించగా శుక్రవారం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో వారి కుటుంబాన్ని పరామర్శించి, హుస్నాబాద్ ఎమ్మెల్యే ఆదేశానుసారం వారి కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వడ్డేపల్లి శంకర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసాని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ మగ్బుల్ పాషా, బిసి సెల్ మండల అధ్యక్షులు హనుమండ్ల సత్య నారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు పిల్లి వేణు, టిఆర్ఎస్ మండల నాయకులు పెనుకుల తిరుపతి, నాగేల్లి రాజిరెడ్డి, నవాబుపేట రైతు బందు కో-ఆర్డినేటర్ అజేందర్ రెడ్డి, బోయిని సది తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకం కింద సిమెంటు షాపు మంజూరు

**ప్రారంభించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్**

**కరీంనగర్ రూరల్ మే 06 ( ప్రజామంటలు):** హుజూరాబాద్ నియోజక వర్గం ఉన్న వీణవంక మండలంలోని గంగారం గ్రామానికి చెందిన స్వరూప గణేష్ దళిత కుటుంబానికి సిమెంట్ షాపు దళిత బంధు పథకం మంజూరు కావడంతో ఈ నిధులతో చింతకుంట శాంతినగర్ లో సిమెంట్ షాపులు పెట్టుకోగా షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా గెల్లు



శ్రీనివాస్ మాట్లాడుతూ.... దళితుల తలరాత మార్చే పథకం దళిత బంధు పథకం అని భారత దేశంలో ఎక్కడా లేని ఈ విధంగా కెసిఆర్ గారు దళితుల కుటుంబాల్లో చిరునవ్వు అందించడం కోసం ఆర్థిక అభివృద్ధి కోసం సమాజంలో అంటరానితనంగా ఉంటున్న దళితులను అభివృద్ధి పథంలో నడిపించడానికి అంటరాని తనాన్ని నిర్మూలించడానికి ఆర్థిక అభివృద్ధికి మానవీయ కోణంలో ఆలోచించి దళితులకు బాసటగా నిలిచిన ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట ఎంపిటిసి సుడా డైరెక్టర్ భూక్య తిరుపతి నాయక్, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, చాంద్ పాషా, గట్టు శ్రీధర్ వీణవంక ఎంపీపీ, సర్పంచ్ ఉప సర్పంచ్ పాల్గొన్నారు.



## గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్

**- ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**గొల్లపల్లి మే 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రవి. కలెక్టర్ మాట్లాడుతూ... వర్షానికి తడిసిన ధాన్యాన్ని వేరు చేసి వెండబెట్టాలని రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, వెంటనే కొనుగోళ్లు చేయాలని ప్యాక్స్ సిబ్బందికి, సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు, ప్యాక్స్ సిబ్బంది గోనె సంచులు వేసుకోవడానికి మార్కెట్ గోదాం అవసరం అని కలెక్టర్ ని అడగగా అక్కడే ఉన్న ఏఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ తో గోదాం ఏర్పాటు చేయండి అని తెలిపారు. వారి వెంట ఆర్‌డిఓ మాధురి, జిల్లా అధికారి రామాంజనేయులు, ఎంఆర్ఓ మధు, డిటి సుమన్, ఆర్ఐ రాజేందర్ రావ్, ప్యాక్స్ సిఈఓ సుధాకర్ రావ్, ఏఈఓ సుమలత, ఏఎంసి సూపర్ వైజర్ వెంకట నర్సయ్య, డిఏఓ సురేందర్, రైతులు, ప్యాక్స్, ఏఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్‌ని కలిసిన మానకొండూర్ బిజెపి నాయకులు

**మానకొండూర్ మే 06 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండో విడత పాదయాత్ర మహబూబ్ నగర్ జిల్లాకు చేరింది. ఈరోజు బిజెపి జాతీయ అధ్యక్షులుగారి సమక్షంలో మహబూబ్ నగర్ కాలేజీ



మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు, యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా బిజెపి మానకోండుర్ మండల శాఖ పక్షాన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, కిసాన్ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి బోళ్ళ శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

## కొండగట్టు ఆలయ అర్చకులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం

**మల్యాల మే 06 (ప్రజామంటలు):** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి అవమానం జరిగిన సంఘటనపై మల్యాల మండల అంబేద్కర్ సంఘం



నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండగట్టు ఆలయంలో రాష్ట్ర మంత్రి స్థాయి నుండి ఆపై సాయి వారు ఎవరు వచ్చినా పరివట్టం కట్టడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే మంగళవారం కొండగట్టుకు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ ఇద్దరు కేబినెట్ సాయి మంత్రులు రాగా హరీష్ రావుకు పరివట్టం కట్టి కొప్పుల ఈశ్వర్ కు పరివట్టం కట్టకపోవడంతో ఆలయ అర్చకులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నామని అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల అధ్యక్షులు మారంపల్లి లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, ఉపాధ్యక్షులు శంకర్, కార్యదర్శి రవీందర్, దేవయ్య, నాయకులు లక్ష్మణ్, రాజయ్య, మహేందర్, లింగయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రాలు అందుకున్న లంబాడిపల్లె కళాకారులు

**చిగురుమామిడి మే 06 (ప్రజామంటలు):** మండలములోని లంబాడిపల్లె గ్రామంలో చిరుతల రామాయణ కార్యక్రమం గ్రామ కళాకారులచే ఘనంగా ప్రదర్శించడం జరిగింది. దాదాపు రెండు నెలలుగా పద్యాలు పాటలు కంఠస్థం చేసి కళాకారులు మరియు గ్రామ ప్రజలు దాతల సహకారంతో ఈ రామాయణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రతి కళాకారునికి తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వంగ సుధాకర్ చేతుల మీదుగా ప్రశంసా



పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పర్శరాములు చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాదరపు సంపత్, మొగిలి, అన్నడి మల్లికార్జున్ రెడ్డి, కొమురయ్య, వెంకన్న, రాములు, పడాల సత్తన్న, రామచంద్రారెడ్డి, రాజయ్య, కిష్టయ్య, సంపత్, పోచయ్య, తిరుపతి, శ్రీనివాస్, రమేష్, మల్లయ్య, రాజు, బాలయ్య, కుతుబుద్దీన్, శంకర్, రవీందర్ తో పాటు చిగురుమామిడి, సుందరగిరి, ఇందుర్తి, గాగిరెడ్డిపల్లె, సీతారాంపూర్, ఓగులాపూర్, ముదిమాణిక్యం, కొండాపూర్, నవాబ్ పేట్, రేకొండ, గద్దపాక, ఆముదాలపల్లి, తదితర గ్రామాల కళాకారులు పాల్గొన్నారు.

## పొన్నాల లక్ష్మయ్య నాయకత్వంలో రాహుల్ సభకు కదిలిన జనగామ కాంగ్రెస్ శ్రేణులు

**జనగామ మే 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభ కోసం జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా 35వేల మందిని శుక్రవారం తరలించారు. జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జనగామ నియోజకవర్గ ఇంచార్జ్



చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, ఉడత రవి యాదవ్ ఒబిసి సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, పిఎసిఎస్ డైరెక్టర్ వడ్లకొండ వంగాల మల్లారెడ్డి, చౌడరం ఎంపిటిసి సలేంద్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు బడికె కృష్ణస్వామి, పట్టురి శ్రీనివాస్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతిష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, వేముల మలేష్, జనగామ మండల ఉప సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు గదే అనిల్, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాసీన్, పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధులు, నామాల రాజు, సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, కొండ శ్రీనివాస్, మహేశ్వరం శ్రీనివాస్, సౌద మహేష్, చింతకింది నరేష్, సౌద మహేష్, పులిగిల్లా శివ యాదవ్, బెజడి హరీష్, సందీప్ నాయకులు సభకు తరలి వెల్లారు.




చి. శ్రీనివాస్. బి మరియు చి.ల.సా. అనూష దంపతులకు పెళ్లి రోజు హార్దిక శుభాకాంక్షలు మరియు శుభాశీస్సులు మీరు కల కాలం ఇలానే మరింత అన్యోన్యంగా ఉంటూ మీకు మీ తోటి వారికి బలంగా నిలబడేలా ఉండాలని ప్రేమతో కోరుకుంటూ....

మీ

చెల్లి - బావ, సిరిసిల్ల.

శ్వేత - రాజా విక్రాంత్ శర్మ. మరియు కుటుంబ సభ్యులు, బంధువులు.


## మంచిర్యాల నుండి ప్రగతి భవన్ వరకు

# ఓ రైతు పాదయాత్ర...

### ఎర్రటి ఎండలో కాళ్ళకు బట్ట కట్టుకొని పాదయాత్ర తనకు న్యాయం జరగాలనే పాదయాత్ర చేస్తున్నట్టు వెల్లడి...

**తిమ్మాపూర్ మే 06 (ప్రజామంటలు):** తన పట్టా భూమిని లావని పట్ట కింద చూపించారని, సవరణ చేసి న్యాయం చేయాలని ఓ రైతు పాదయాత్రగా ప్రగతి భవన్ కు బయలుదేరగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల మీదుగా వెళ్తున్న భూ బాధితుడు జనగామ శ్రీనివాస్ గౌడ్ ను గమనించి తన బాధ తెలుసుకున్న 'ప్రజామంటలు, మానకొండూర్ విలేఖరి.'

**వివరాలలోకి వెళితే....**

మంచిర్యాల జిల్లా, మందమర్రి మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జనగామ శ్రీనివాస్ గౌడ్ కు 438 సర్వే నంబర్లో వ్యవసాయ భూమి ఉందని 1954-55 నుంచి 1991-92 వరకు పట్టా ఉందని 1992-93 నుంచి మందమర్రి తహసీల్దార్ పట్టా భూమిని లావని పట్టాగా పహాని కాలంలో నమోదు చేశారని. భూ ప్రక్షాళన సందర్భంగా మొత్తం 15 ఎకరాల భూమిని 13 ఎకరాలుగా సవరించి నమోదు చేసిన కొత్త పాసు పుస్తకాలను శ్రీనివాస్ కు అందజేశారన్నారు. తప్పుడు పాస్ బుక్కుల సవరణకై దాదాపు 30 సంవత్సరాల నుండి తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, ఎమ్మెల్యేల క్యాంపాఫీస్ల చుట్టూ తిరిగి విసిగిపోయానని, ఎల్ఎల్ బి, ఎల్ఎల్ఎమ్ చేసిన శ్రీనివాస్ గౌడ్ పదేళ్ల నుంచి వ్యవసాయమే ఆయన జీవనాదారంగా చేసుకున్నానని, లావని పట్టా నుంచి ఎకరంన్నర భూమిని తన పాస్ బుక్ లో చేర్చాలంటూ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్నా తనకు ఎలాంటి న్యాయం జరగలేదని, చివరి ప్రయత్నంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను కలిసి తమ గోడు వెళ్లబోసుకుంటానని మంచిర్యాల జిల్లా నుండి ప్రగతి భవన్ కు పాదయాత్ర చేస్తున్నానని శ్రీనివాస్ తెలిపారు.

**రైతే రాజు అంటే ఇదేనా...?**

ఎర్రటి ఎండలో కాళ్ళకు బట్ట కట్టుకొని పాదయాత్ర చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ ధీన గాథ చూసి చలించిపోయారు. ఒక రైతుకు 1992 నుంచి పట్టభూములు ఉన్న వాటిని లావని భూముల కింద చూపించుకుంటూ ఇబ్బంది పెట్టడం అన్యాయమన్నారు. ఎల్ఎల్ బీ, ఎల్ఎల్ఎం న్యాయవిద్య అభ్యసించిన వ్యక్తి తన వ్యవసాయ భూమి కోసం 30 ఏండ్లుగా అధికారుల చుట్టూ తిరిగి అలిసిపోవడం బాధాకరమన్నారు. 47 డిగ్రీల ఎండలో ఒక రైతు మంచిర్యాల నుండి హైదరాబాద్ వరకు దాదాపు 300 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నడంటే ఆ రైతు బాధను ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం అర్థం చేసుకొని తన ఎకరంన్నర భూమి తనకు పట్టా ఇవ్వాలన్నారు. ఈ ఒక్క రైతే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ధరణి పేరుతో ఎన్నో భూములు మార్పులు జరిగి ఎంతో మంది రైతులు దిక్కుతోచక చెప్పులరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. కనీసం ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ధరణి అప్షన్ ఇస్తానన్న కేసీఆర్ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ధరణి తో రైతులకు ఒరిగింది ఏమి లేదని ఇంకా కొత్త సమస్యలే కొని తెచ్చుకున్నట్టుందని అన్నారు. తక్షణమే ధరణిని రద్దు చేసి పాత పద్ధతిలో సర్టిఫికెట్లు, పాస్ బుక్కులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అతని బాధను అర్థం చేసుకొని శ్రీనివాస్ గౌడ్ ప్రగతిభవన్ చేరే లోపే




అధికారులకు ఆదేశాలు కల్పించి సమస్యను పరిష్కరించాలన్నారు.

## సర్కారు వారి పాట.. నుంచి నేడు పాట విడుదల

మహేష్ బాబు నుంచి సినిమా వచ్చి దాదాపు రెండున్నరేళ్ళు దాటింది. ఈయన నుంచి సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం మహేశ్ నటించిన చిత్రం 'సర్కారు వారి పాట' పరుశురాం దర్శకత్వంలో విడుదలకు సిద్దంగా ఉంది. మొదటి నుంచి సినిమాపైన ప్రేక్షకులలో భారీగా అంచనాలు ఉన్నాయి. ఫ్యామిలీ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ చిత్రం మే 12న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్ర బృందం తరచూ ఏదో ఒక అప్డేట్తో ప్రేక్షకుల అటెన్షన్ను తిప్పుకుంటుంది. తాజాగా చిత్రబృందం మరో అప్డేట్తో అభిమానులకు సర్ప్రైజ్ ఇచ్చింది.



ఈ చిత్రంలోని 'మ..మ..మహేష' అంటూ సాగే మాస్బీట్ లిరికల్ సాంగ్ను మే 7న విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఇటీవలే శేఖర్ మాస్టర్ ఈ పాటలో మహేష్ సిగ్నేచర్ స్టెప్స్ అద్భుతంగా ఉంటాయని వెల్లడించాడు. 'మైండ్ బ్లాక్' తరహాలో ఈ సాంగ్ కూడ మాస్ స్టెప్స్తో ఉండనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే చిత్రం నుంచి విడుదలైన అన్ని పాటలకు విశేష స్పందన వచ్చింది. ఇక ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక కూడా మే 7న పోలీస్ గ్రౌండ్స్లో జరుగనుంది. బ్యాంకింగ్ స్కామ్ల నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలే నెలకొన్నాయి. ఇటీవలే విడుదలైన ట్రైలర్ రెట్టింపు అంచనాలను నమోదు చేసింది. కీర్తి సురేష్ హీరోయిన్గా నటించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, 14రీల్స్ సంస్థలతో కలిసి మహేష్బాబు స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్నాడు.

## జూన్లో సెట్స్పైకి.. త్రివిక్రమ్ మహేశ్ సినిమా

గత కొంతకాలంగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు వరుసగా హిట్స్ అందుకుంటూ వస్తున్నారు. ఆయన ఓ సినిమా పూర్తవుతుండగానే మరో సినిమాను సెట్స్పైకి తెచ్చేలా పక్కా ప్లాన్తో ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్న



సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా రెండు ప్రాజెక్ట్స్ను రెడీ చేసుకున్నారు. అందులో ఒకటి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేయనున్న హ్యాట్రిక్ సినిమా అయితే, మరొకటి పాన్ ఇండియన్ డైరెక్టర్ ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వంలో కమిటయిన సినిమా. ఈ రెండు సినిమాలను పక్కాగా సెట్స్ మీదకు తీసుకువచ్చేందుకు మహేశ్ డేట్స్ సర్దుబాటు చేశారట. మహేశ్.. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేయబోయో నెక్ట్స్ సినిమాను జూన్ నుంచి సెట్స్ మీదకు తీసుకు రాబోతున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

## అంటే సుందరానికి..నుంచి

# 9న పాట విడుదల

విభిన్న తరహా కథలను ఎంచుకుంటూ తన సహజ నటనతో ప్రేక్షకులను ఎప్పటికప్పుడు మెస్మరైజ్ చేస్తుంటాడు నాచ్యురల్ స్టార్ నాని. రొటీన్ భిన్నంగా కథలను ఎంచుకుంటూ మినిమమ్ గ్యారెంటీ హీరోగా పేరు తెచ్చుకున్నాడు. ఈయన నటించిన లేటెస్ట్ చిత్రం 'అంటే సుందరానికీ' వివేక్ ఆత్రేయా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంపై మొదటి నుంచి ప్రేక్షకులలో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే విడుదలైన ట్రైలర్ అంచనాలను రెట్టింపు చేసింది. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కిన ఈ చిత్రం జూన్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో చిత్రబృందం తరచూ ఒక అప్డేట్తో



ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా మరో అప్డేట్ను మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలోని 'ఎంత.. చిత్రం' అనే లవ్ ట్రాక్ లిరికల్ సాంగ్ను మే 9 ఉదయం 11.07 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ పోస్టర్లో నాని, నజ్రియా భుజాలపై తల వాల్చుతుంటే అడ్డుగా చేతిని పెడుతూ పెదాలపై చిరునవ్వును ఒలికిస్తుంది. ఇదివరకే చిత్రం నుంచి విడుదలైన 'ది పంచకట్టు' సాంగ్కు విశేష స్పందన వచ్చింది. ఈ చిత్రంలో నానికి జోడీగా నజ్రియా హీరోయిన్గా నటించింది. నజ్రియా తెలుగులో నటించిన మొదటి చిత్రం ఇదే కావడం విశేషం. ఈ చిత్రంలో నాని బ్రహ్మణుడి పాత్రలో నటించగా, నజ్రియా క్రిస్టియన్ అమ్మాయిగా నటించింది. మైత్రీ సంస్థ నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతం అందించాడు.

## మే 20న విడుదల కానున్న శేఖర్

గరుడవేగ, కల్కి వంటి సినిమాలతో సరికొత్త దారిలో సాగడం మొదలుపెట్టారు రాజశేఖర్. ఈసారి వాటికంటే కొత్త తరహా స్జబెక్ట్ని సెలెక్ట్ చేసుకున్నారు. మూడేళ్ల



క్రితం వచ్చిన మలయాళ మూవీ 'జోసెఫ్' రీమేక్లో నటిస్తున్నారు. 'శేఖర్' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జీవిత దర్శకత్వం వహిస్తున్నారు. బీరం సుధాకర్ రెడ్డి, బొగ్గరపు శ్రీనివాస్, శివాని, శివాత్మిక నిర్మిస్తున్నారు. మే 20న సినిమా విడుదల కానుంది. ఇప్పటికే ఓ సాంగ్ని, టీజర్ని రిలీజ్ చేశారు. నిన్న అడివి శేష్ ట్రైలర్ని లాంచ్ చేశాడు. తర్వాత మాట్లాడుతూ 'ప్రతి మగాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందంటారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ప్రతి విషయంలో వాళ్లే ముందుంటున్నారు. జీవితగారే దీనికి ఉదాహరణ. రాజశేఖర్ గారి సినిమాలు చిన్నప్పట్నుంచీ చూస్తూ పెరిగాను. ఆయన నటించిన 'మగాడు' నా ఆల్టైమ్ ఫేవరేట్. 'శేఖర్' సినిమా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అన్నాడు శేష్. రాజశేఖర్ మాట్లాడుతూ 'సంక్రాంతికే రిలీజ్ చేసేయాలనుకున్నాం. వీలు కాలేదు. అప్పట్నుంచీ డేట్ దొరక్క ఇప్పుడు విడుదల చేస్తున్నాం. మాకు సంక్రాంతి మే 20నే వస్తుంది. మూవీ తప్పకుండా సక్సెస్ అవుతుందనే కాన్ఫిడెన్స్ ఉంది' అన్నారు. 'మంచి సినిమా చూడటానికి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఈ సినిమాకి వర్క్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్' అని చెప్పారు జీవిత. మా ఫ్యామిలీ అంతా కలిసి చేసిన ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందంది శివాని. శివాత్మిక, ఈషా రెబ్బా, పవన్ సాధినేని, ప్రసన్న కుమార్, ముత్యాల రామదాసు, అనూప్ రూబెన్స్, రవివర్మ కూడా పాల్గొన్నారు.

## విజయ్ సరసన పూజా హెగ్డే

ప్రస్తుతం ఇండస్ట్రీని ఏలుతున్న కథానాయికలలో పూజాహెగ్డే ఒకరు. స్టార్ హీరోలకు పూజా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్గా మారింది. ప్రస్తుతం ఈమె చేతిలో



మూడు ప్రాజెక్టులున్నాయి. విజయాలతో దూసుకుపోతున్న ఈ భామ స్పీడ్కు ఇటీవలే బ్రేకులు పడ్డాయి. వరుసగా మూడు భారీ ఫ్లాపులతో హ్యాట్రిక్ పరాజయాలను మూటగట్టుకుంది. గోల్డెన్ లెగ్ అని పిలిచినవారే ఐరెన్ లెగ్ అంటూ విమర్శిస్తున్నారు. అయితే ఈ ఫ్లాప్ల వల్ల తన కెరీర్కు దెబ్బపడుతుందా అంటే ఖచ్చితంగా కాదు అని టాలీవుడ్ వర్గాలు చెప్తున్నాయి. టాలీవుడ్ వర్గాల్లో అందుతున్న సమాచారం ప్రకారం పూజా హెగ్డేకు మరో పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు టాక్. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో 'జనగణమన' సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్కు విశేష స్పందన వచ్చింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటున్న ఈ చిత్రం 'లైగర్' విడుదల తర్వాత షూటింగ్ ప్రారంభం కానుంది. అయితే ఈ చిత్రంలో హీరోయిన్గా పలువురు బాలీవుడ్ తారల పేర్లు వినిపించినా చివరికి పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఇటీవలే పూరి, పూజాకు కథ వినిపించగా, తన వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. పూజాహెగ్డే ప్రస్తుతం టాలీవుడ్లో త్రివిక్రమ్, మహేష్బాబు హ్యాట్రిక్ చిత్రంతో నటించనుంది. ఇక బాలీవుడ్లో కండల వీరుడు సల్మాన్ ఖాన్తో 'కభీ ఈద్ కభీ దివాళి' సినిమాతో పాటు రణ్వీర్ సింగ్తో 'సర్కస్' సినిమాలో నటిస్తుంది. ప్రస్తుతం ఈ రెండు చిత్రాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి.

## విడుదలకు సిద్దంగా విరాటపర్వం

రానా దగ్గుబాటి, సాయి పల్లవి జంటగా వేణు ఉడుగుల దర్శకత్వంలో తెరకెక్కిన విరాటపర్వం చిత్రానికి అప్పుడెప్పుడో ఒక రిలీజ్ డేట్ ని ప్రకటించారు.. వెంటనే లాక్ డౌన్ స్టార్ట్ అయ్యింది. లాక్ డౌన్ తర్వాత మరో రిలీజ్ డేట్ ప్రకటించారు.. మరోసరి లాక్ డౌన్.. ఇక ఆ తరువాత ఈ సినిమా గురించిన ఒక అప్డేట్ ను మేకర్స్ ఇవ్వలేదు. దీంతో పలువురు పలు రకాలుగా అనుకోవడం మొదలుపెట్టారు.



కొంతమంది ఓటిటీ లో వస్తుందని, ఇంకొంతమంది అసలు సినిమా రిలీజ్ కాదని కామెంట్స్ చేస్తూ వస్తున్నారు. ఇక ఎట్టకేలకు ఈ పుకార్లకు చెక్ పెట్టేశారు మేకర్స్. విడుదల తేదీని ప్రకటిస్తామని చెప్రారు. ఉత్తర తెలంగాణలో 1990 నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘనల స్ఫూర్తితో తెరకెక్కిన ఈ చిత్రంలో రానా.. నక్సలైట్ రవన్నగా కనిపించనుండగా, భారతక్కగా ప్రియమణి, రవన్న రచనలకు ఫిదా అయ్యి అతడికోసం అడవికి వెళ్లి ఇబ్బందులు పడిన యువతిగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన సాంగ్స్, ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com